కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ 8వ వార్డు కౌన్సిలర్

నవతెలంగాణ-హాలియా

అనుముల మండలంలో హాలియా మున్సిపాలిటీలో 8వ వార్డ్ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు.సోమవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి రెడ్డి సమక్షంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జయవీరు కుందూరు గ చేతుల మీద కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



తల్లిని రక్షించబోయి అన్నని హతమార్చిన చెల్లెలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తల్లిని రక్షించబోయి అన్నని చెల్లెలు హతమార్చిన ఘటన మంగళవారం నాగార్జునసాగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనిలో గత సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో సామళ్ల రమేష్ మద్యం మత్తులో తల్లి అయిన సామళ్ల బాలమ్మపై దురుసుగా ప్రవర్తిస్తూ చంపే ప్రయత్నంలో అడ్డుగా వచ్చిన చెల్లి దాసరి సుశీలను కూడా కొట్టడంతో విసుగు చెందిన ఆమె ఆవేశంలో రాడ్ తీసుకొని తలపై మొదటంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



జీపీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.16న దేశవ్యాప్త సమ్మెలో మేము పాల్గొంటామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డికి సమ్మె నోటీసు ఇచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై 11 కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఇచ్చినటువంటి సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొంటారని తెలిపారు.శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం అమలు చేస్తామని, ఇతర సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరూ ఎంతో ఆశతో కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు.ఆ విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ,పెంజర్ల సైదులు,యూనియన్ జిల్లా నాయకులు పొన్న అంజయ్య,ఇరిగి ఎల్లేష్ ,కే..స్వప్న, పి. చంద్రయ్య, కే.జానయ్య తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలో..

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం బాగా తోడ్పడుతున్నదని అనేక అధ్యయనాలు వెల్లడించాయన్నారు. డ్రాపౌట్స్ తగ్గించడానికి పాఠశాలలలో చదువుకునే వారి సంఖ్య పెంచడానికి సామాజిక సమానత్వం కాపాడటానికి ఈ స్కీం బాగా తోడ్పడుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వంటెపాక వెంకటేశ్వర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు వసంత, నరసమ్మ, మంగమ్మ, వెంకటమ్మ,అంతమ్మ, గౌరమ్మ ,సుచరిత, తిరుమలమ్మ, సైదమ్మ, లక్ష్మమ్మ బుచ్చమ్మ, ఈరమ్మ, సైదమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయండి

నకిరేకల్: ఈనెల 16వ న జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు)జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ కార్మికులను కోరారు.మంగళవారం నకిరేకల్ పట్టణంఎంఆర్పి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ శ్యాం కు సమ్మె నోటీసు మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. స్కీం వర్క్ లో పని చేస్తున్నటువంటి


నకిరేకల్‌లో..

ఏ సమస్యలున్నా పరిష్కరించే బాధ్యత నాదే

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులకు ఏ సమస్యలున్నా పరిష్కరించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం జరిగిన ప్రార్థన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఎటువంటి మౌలిక వసతులు లేకపోయినా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తానన్నారు. విద్యార్థులు మాత్రం కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు తన నిధులనుండి రూ. 10 లక్షల వ్యయంతో అదనపుతరగతి గదులను నిర్మిస్తానన్నారు. విద్యార్థులకు పీఈటీ ఉపాధ్యాయుని నియమించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఎలక్ట్రిసిటీ స్టోర్‌లలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలను పర్మినెంట్ చేసి విద్యుత్ శాఖ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎలక్ట్రిసిటీ స్టోర్‌లో ఫిబ్రవరి 16 సమ్మె జయప్రదం కోసం సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ఎలక్ట్రిసిటీ స్టోర్లో ట్రాన్స్ఫారాలు ఇతర విద్యుత్ పరికరాలన్నీ దిగుమతులు ఎగుమతులు నిర్వహిస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వం గుర్తింపు కార్డులు,పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించబడినప్పటికీ నోచుకోలేదన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ పర్మినెంట్ చేయాలని సిఫారసులు చేసినప్పటికీ ఇంకా పెండింగ్‌లోనే కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, కార్యదర్శి శంకర్, సభ్యులు యాదగిరిరెడ్డి, నర్సింహ, చంద్రం, కృష్ణయ్య, రమేష్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు


చిట్యాలలో..


నల్లగొండలో..

సమ్మె నోటీసులు అందజేసిన ట్రాన్స్‌పోర్టు హమాలీలు

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరుగు సమ్మెలో ట్రాన్స్‌పోర్టు హమాలీలు పాల్గొంటున్నామని నవత,బీఎంపీఎస్, ఎస్ఆర్ఎంటీ, ట్రాన్స్‌పోర్టు నల్గొండ ఏజెంట్లకు సమ్మె నోటీసులు హమాలీ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఆ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, శ్రీరాములు, అందజేశారు.

చిట్యాలటౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంట్రాక్టు లేబర్ విధానమును అన్ని రంగాల్లో పెంచి, కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు.దేశవ్యాప్తసమ్మెకు సంబంధించిన సమ్మె నోటీస్‌ను ఆయన మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏనుగు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ఆర్.నర్సింహ, యూనియన్ నాయకులు జడలనర్సింహ, పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, మేడి శోభ,ఉప్పలపల్లి ఇందిరమ్మ, పోకల ముత్తయ్య,మేడిశేఖర్, జిట్ట మణెమ్మ, మీసాల కిషన్, ధనలక్ష్మీ, అండాలు, పద్మ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

'గ్రామప్రజలకు రుణపడి ఉంటా'

నవతెలంగాణ-మునుగోడు

నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన జక్కలవారి గూడెం గ్రామానికి తొలి సర్పంచ్‌గా సేవ చేసే భాగ్యం కల్పించిన గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని జక్కలవారిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ జక్కల శ్రీను యాదవ్ అన్నారు. మంగళవారం సర్పంచ్ ఐదేండ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా మండలంలోని జక్కల వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సర్పంచ్ దంపతులను, పాలకవర్గ సభ్యులను ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత , ఉపసర్పంచ్ నర్సింహ,వార్డుసభ్యులు దోటి లింగస్వామి, జక్కల లింగస్వామి, దాసరి పరమేష్,జక్కల రమణమ్మ, సరిత,అండాలు, ఫీల్డ్ అసిస్టెంట్,అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మీ పాల్గొన్నారు.



జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచాలి: జాజుల

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 27శాతం నుండి 50శాతం కు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8,9న చేపట్టనున్న ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ ముందు జరిగే బీసీల మహాధర్నాకు ఢిల్లీకి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బయలుదేరారు.. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాలకు ఎస్సీ,ఎస్టీ, అగ్రకులాలకు జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు మాత్రం దేశవ్యాప్తంగా 50శాతం పైగా జనాభా ఉంటే కేవలం 27శాతంరిజర్వేషన్లు మాత్రమే కల్పించారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రిజర్వేషన్లు అమలు అవుతున్నటువంటి ఏ సామాజిక వర్గానికి లేనటువంటి క్రిమిలేయర్ ను బీసీలపై బలవంతంగా రుద్దారని బీసీ క్రిమిలేయర్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ,,జాతి జనగణలో బీసీ కులగణన, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ఉన్నత న్యాయస్థానాల్లో, న్యాయమూర్తుల నియమకాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్లు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్,కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యామ్, మనిమంజరిమహేష్ యాదవ్, శ్యామల, వరికుప్పల మధు, మాధవి, తార, గూడూరు భాస్కర్ అశోక్, శివ తదితరులు పాల్గొన్నారు



వర్గీకరణ జరిగితేనే మాదిగలకు భవిష్యత్

నవతెలంగాణ-చింతపల్లి

బోడ సునీల్ మాదిగ మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో నిర్వహించిన %వీక్ష్మూరా% మండల స్థాయి సమావేశానికి సభా అధ్యక్షత పోతెం సహదేవులు మాదిగ వహించగా ముఖ్య అతిథిలుగా %వీక్ష్మూరా% జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ %వీక్ష్మూరా% జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే యస్.సి రిజర్వేషన్లు వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.అదేవిధంగా యస్.సి జాబితాలోకి ఉన్నా 59 కులాలకు అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు సమానంగా పంపిణీ జరగాలని చెప్పారు కానీ ఇక్కడ మాత్రం ఒక్క సామాజిక వర్గం రిజర్వేషన్లు పొందుతుంది మిగతా కులాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఇది గమనించి త్వరగా పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలి గ్రామ గ్రామన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు మాదిగ యువకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అనంతరం ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, మరియు దేవరకొండ ఇంచార్జ్ పోతెం సహదేవ మాదిగ, మారుపాక గోపాల్ మాదిగ,వింజమూరు కృష్ణయ్య మాదిగ,ఎర్ర జగన్ మాదిగ,మాసని పెద్దయ్య మాదిగ,ఆరెకంటి యాదయ్య మాదిగా, రాష్ట్ర %డ% జిల్లా నాయకుల ఆధ్వర్యంలో,నూతన చింతపల్లి %వీక్ష్మూరా% మండల అధ్యక్షునిగా సందే ఏసు మాదిగ" ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే ఉపాధ్యక్షులుగా ఆరెకంటి యాదయ్య మాదిగ, నల్ల శ్రీకాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా, ఎర్ర కిరణ్ మాదిగ, కొడుదుటి లక్ష్మణ్, ముస్కు శ్రీను, కార్యదర్శిగా ఆరెకంటి భార్గవ్, ఎర్పుల దావలయ్య మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఆలంపల్లి వెంకటయ్య మాదిగ, గార్లపాటి మల్లయ్య మాదిగ, గ్యార ఓంకార్, సహయ దర్శిగా వింజమూరు మల్లేష్, ఆదిమల్ల శేఖర్ , సందే నాగేష్ మాదిగ, కోశాధికారిగా కొడిదూటి శంకర్, ఏర్పుల రాజు తదితరులుపాల్గొన్నారు.





బీఆర్ఎస్ హయాంలోనే ప్రాజెక్టులన్ని కేంద్రానికి అప్పగింత

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 15 నీటి పారుదల ప్రాజెక్టులన్ని కేఆర్ఎంబికి అప్పగించారని తెలుగుదేశం పార్టీ తెలంగాణరాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ ఆరోపించారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్పి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఓటమి తర్వాత తప్పులు తెలుసుకోకుండా కృష్ణ జలాలపై ద్వంద విధానం, ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రకు 512 టీఎంసీలు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారని, ప్రజలను మోసం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రస్తుతం అబద్ధాలతో ప్రజలను బిఆర్ఎస్ మోసం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో టీ-టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు మాన్య నాయక్, జడ రాములు యాదవ్, కాసుల సత్యం, సైదా నాయక్, జానీ మియా, రసూల్, అంజి బాబు, సైదులు గౌడ్, బొంగరాల మట్టయ్య పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మేడిచందాపురం గ్రామపంచాయతీలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మల్లేష్‌కు ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఏరుకొండ లచ్చయ్య,ఊరు పక్క నరసింహ,ఊరు పక్క బిక్షమయ్యపాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నల్గొండటౌన్

గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మెన్ గుత్తా అమిత్ కుమార్‌రెడ్డి -అఖిలరెడ్డి ల సారథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఐకాన్ క్యాన్సర్ క్లినిక్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో, రేడియేషన్ రహిత, అత్యంత గోప్యంగా, మానవ స్పర్శ లేకుండా ఉచిత ఓరల్ క్యాన్సర్, మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు జరిపారు. క్లోవి వారి సౌజన్యంతో ఉచిత దంతపరీక్షలు జరిపారు. ఈ శిబిరంలో దాదాపు 100 మందికి పైగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమావెంకటేశ్వర్లు, నల్లగొండ మాజీ ఎంపీపీ దైద రజితరెడ్డి, నాయకులు అయితగాని స్వామిగౌడ్, కంచర కుంట్ల గోపాల్‌రెడ్డి,హరికృష్ణ,నాగులవంచ వెంకటేశ్వరరావు, రంగ వెంకన్న,శిలా సత్యనారాయణ,బూరుగు కృష్ణ,కొల్లోజు శ్రీనివాస్, అమరేందర్, పీఏ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం

- కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

కాంగ్రెస్ మహిళా నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం బుధవారం 11 గంటలకు నల్లగొండ పట్టణంలోని రత్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మంగళవారం తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పాల్గొంటారని పేర్కొన్నారు. నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గపరిధిలోని నాయ కురాళ్లు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని గౌడ సంఘం జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడు, గొల్లపల్లి, గౌడ సంఘం నాయకులతో మాట్లాడుతూ వెనకబడ్డ గిరిజన ప్రాంతం అయినా దేవరకొండ లంబాడీ తల్లుల యొక్క బిడ్డలను సాధ లేక ఆడ పిల్లలను అమ్ముకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. యువతీ యువకులు దాదాపుగా లక్ష పదివేల మంది నిరుద్యోగులు వున్నారు వారు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లి ఆటోలు నడుపుతూ డ్రైవర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా బతుకు జీవనం సాగిస్తున్నారు. అట్టి కష్టాల నుంచి బయటపడాలంటే నిష్ కల్మషం లేని గిరిజన బిడ్డ అయినా నేనావత్ బాలునాయక్ కు గిరిజన మినిస్టీ ఇచ్చి ఈ వెనకబడ్డ గిరిజన ప్రాంతాన్ని ఐటీడీఏ ఇచ్చి అభివృద్ధి చెందుతుందని వారన్నారు. సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా, మార్కెట్ చైర్మన్ నుండి, జడ్పీ చైర్మన్ వరకు, అసెంబ్లీ కి రెండు సార్లు ప్రజాభిమానం పొంది గెలుపొంది, ప్యానల్ స్పీకర్ గా ఎదిగిన బాలు నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంటబుర్రి, యాదయ్య గౌడ్, ముధం శేఖర్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, కార్యకర్తలు తదితరులున్నారు.



సమ్మెలో రవాణారంగ కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలి

- డీటీసీకి సమ్మె నోటీస్ అందజేసిన యూనియన్ నేతలు

నవతెలంగాణ-నల్గొండ టౌన్

రవాణా రంగ కార్మికుల మెడకు ఉరితాడుగా మారే భారత న్యాయ సంహిత లో 106 (1)(2) సెక్షన్స్ రద్దు చేయాలని,2019 మోటార్ వాహన చట్టాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయొద్దని ఈనెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెంజర్ల సైదులు,సీ హెచ్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. 16న దేశవ్యాప్త సమ్మెలో రవాణా రంగ కార్మికులందరూ పాల్గొంటారని తెలియజేస్తూ లిసమ్మె నోటీసును డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు ఈ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారని,వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు లేవు. ఆటో, గూడ్స్ డ్రైవర్ల పొట్ట గొట్టేపోర్టల్ యాప్,రాపిడో బైక్‌యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ప్రైవేట్ డ్రైవర్లకు జీవో నెంబర్ 25ని గెజిట్ చేసి అమలు చేయాలని కనీస వేతనం రూ.26వేలివ్వాలని కోరారు. రవాణా రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ,ఇరిగి ఎల్లేష్,శంకర్ పాల్గొన్నారు.



అగని మట్టితవ్వకాలు

నవతెలంగాణ-చండూర్

మండలపరిధిలోని ఇడికూడ నల్లచెర్వు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని వచ్చిన పిర్యాదుమేరకు గత నాలుగు రోజుల కింద విజిలెన్స్, మైనింగ్ అధికారులు చెరువులో జరిగిన మట్టి తవ్వకాలపై తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల ల్లో మట్టి తరలింపుకు ఎలాంటి అనుమతులు లేవని గుర్తించిన అధికారులు మట్టి తరలిస్తున్న వాహనాలను నిలిపివేశారు. అయ్యినప్పటికి ఆ మరుసటి రోజునుండే యథావిధిగా మట్టి తవ్వకాలను చేపడుతున్నారు.ఈ విషయమై నీటిపారుదల శాఖ డీఈ ఖాశీంను వివరణ కోరగా చెరువు,ప్రాజెక్టు పనులు రెండు నీటిపారుదల శాఖ పరిధిలోనివే కాబట్టి మట్టి తరలింపునకు అనుమతులు అవసరం లేదన్నారు.



బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయునికి ఘనసన్మానం

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కిష్టాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొన్నేండ్లుగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన అంజిరెడ్డి ఇటీవల చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్లడంతో మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు , ఉపాధ్యాయ బృందం అంజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ాఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, భీమనపల్లి సైదులు , మాజీ సర్పంచ్ నందిపాటి రాధా రమేష్,మాజీ ఉపసర్పంచ్ ఆకులు అనిల్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు .

సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్ అన్నారు. మంగళవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పుడు ఫోన్ కాల్ తో వచ్చేటటువంటి ఫోన్ మెసేజ్లు, ఈ మెయిల్ లో లాటరీ తగిలిందని బ్యాంకు లోన్ తక్కువ వడ్డీకి ఇస్తామని క్రెడిట్ డెబిట్ కార్డు పేరుతో ఆఫర్ ఉందని పాస్వర్డ్ ఓటీపీ పిన్ లాంటివి వివరాలను చెప్పవద్దని ఎవరైనా తప్పుడు మెసేజ్లు మెయిల్ కు పంపిన ప్రజలు స్పందించవద్దని అన్నారు. లోన్ యాప్ కు దూరంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లు తెలిస్తే వెంటనే 19 30 నెంబర్ కి కాల్ చేయాలన్నారు. వేసవికాలంలో దోపిడీలు, చోరీలు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు తమ విలువైన బంగారు ఆభరణాలను, నగదును ఇండ్లలో పెట్టి తాళాలు వేసి దూర ప్రయాణాలకు వెళ్ళవద్దని ఇండ్ల పైన నిద్రించవద్దనీ తమ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో దాచుకొని వెళ్లాలని అన్నారు. ఎవరైనా గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com

నేడు కోదాడకు మంత్రులు రాక

- వంద పడకల ఆస్పత్రికిపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేస్తున్న వంద పడకల ప్రభుత్వాస్పత్రి ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు కోదాడ పట్టణానికి విచ్చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లు విచ్చేయుచున్నారు.మధ్యాహ్నం12.30 గంటలకు హుజూర్ నగర్ నుండి కోదాడకు హెలికాప్టర్ ద్వారా బయల్దేరి 12.45 కోదాడకు చేరుకుంటారు.12.45 గం నుండి 01.15 గం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భోజన విరామం వుంటుంది. మధ్యాహ్నం 01.30 నుండి 03.15 గం - 100 పడకల హాస్పటల్‌కు శంకుస్థాపన, నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులపై సమీక్ష కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం 03.15 గం హైదరాబాద్ కు హెలికాప్టర్‌లో బయల్దేరనున్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సంత్ సేవాలాల్‌మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఈదులపర్రెతండా బంజారా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్ ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ మూల అశోక్‌రెడ్డి, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, కాంగ్రెస్ నాయకులు దుంపల కృష్ణారెడ్డి, కోపరేటివ్ డైరెక్టర్ కిస్టునాయక్, ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, 1 వార్డ్ కౌన్సిలర్ భాస్కర్, 9వ వార్డు ఇన్‌చార్జి కన్నెబోయిన మల్లయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాకీ సజ్జను, బర్ల సోమనరసయ్య, బంజారా యూత్ నాయకులు భూక్యాకుమార్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలంలోని చిమిరియాల, నల్లబండగూడెం, తొగరాయి ప్రాథమిక సహకారసంఘాలను, పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి రామారావు మంగళవారం తనిఖీ చేశారు.వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం అనే యాప్ ద్వారా ఎరువుల దుకాణాలను పరిశీలించారు.దీనిలో భాగంగా ఎరువుల డీలర్లకు సహకార సంఘాల వారికి ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని , ఈపాస్ మిషన్లో ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. మండలంలో ఎరువుల కొరత లేదని, అన్ని సహకార సంఘాలు , ఎరువుల దుకాణాలలో సమృద్ధిగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని, సీఈవో కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

బాల్క సుమన్ సీఎం చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు.ఈవిషయమై మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మాట్లాడారు.ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు,పెండెం రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ జిల్లానాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్,ఉప్పుల రాంబాబు,మాచర్ల అనిల్,ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు శంకరయ్య,పరుశు రాములు,సుధాకర్, ఎండిఅబ్దుల్,ఎస్‌కే.హుస్సేన్,రాములు,నవీన్,సైదులు, సిద్ధిక్,నాగరాజు ఉన్నారు.

తిరుమలగిరి:సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ చీఫ్ విప్ బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని చౌరస్తాలో సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ మూల అశోక్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కాంగ్రెస్ జిల్లానాయకుల మూల రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ప్రేమ్ ప్రసాద్,కాంగ్రెస్ మండల నాయకులు బర్ల సోమ నరసయ్య, దాచేపల్లి వెంకన్నకౌన్సిలర్లు బత్తుల శ్రీను, గుగులోతు భాస్కర్, సరళ యాదవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగయ్య, సుధాకర్, మహేష్ పాల్గొన్నారు.


మద్దిరాలలో..

మద్దిరాల:సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ చీఫ్ విప్ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామునూరీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై నాగయ్యకు బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో యువజనకాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కుమార్‌యాదవ్, శ్యామ్‌రెడ్డి,అమృతమల్లు,పాపయ్య,భార్గవ్,రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హబ్‌కి కేటాయించిన స్థలాన్ని రద్దు చేసి పేదలకు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోనీ కుడ కుడ శివారు ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 126 లో అక్రమంగా రెడ్డి కమ్యూనిటీ హాల్, ఐటీ హబ్‌లకు కేటయించించిన స్థలాన్ని రద్దు చేసి ఆ స్థలాన్ని పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు. మంగళవారం ఆ పార్టీ అధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుడకుడ శివారులో ఉన్న వంద ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఐదెకరాలలో నిలువ నీడ లేని నిరుపేదలు నాలుగేండ్లుగా గుడిసెలేసుకుని నివాసముంటున్నారన్నారు.వీరికి పట్టాలివ్వాలని కలెక్టర్, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశామన్నారు.అయినా ఫలితం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యారాంజీ,డివిజన్ నాయకులు ఎస్‌కే.సయ్యద్,వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక,శ్రీకాంత్ పాల్గొన్నారు.

16న సమ్మెపై రైస్‌మిల్లు కార్మికుల సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 16న జరగనున్న పట్టణంలోని రైస్ మిల్లు కార్మికులు ఐఎన్టీయూసీ అనుబంధ అధ్యక్షుడు నలికంటి జానయ్య ఆధ్వర్యంలో సమావేశమయ్యారు.సమావేశానికి హాజరైన ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16నఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరగనున్న సమ్మెకు అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చింతకాయల రాము, మేకపోతుల వీరబాబు ,సుబ్బారావు, ఇంటి తిరుపతయ్య, గడ్డం నాగరాజు, శీలం రాజు, చల్లా శ్రీను, ప్రసాద్, కనకయ్య, గుంజ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

8న వ్యకాసజిల్లా స్థాయి వర్క్‌షాప్

నవతెలంగాణ-తుంగతుర్తి



నూతనకల్ మండలకేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 8న జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం తుంగతుర్తి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి హామీకి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఉపాధిహామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, మెడికల్ కిట్లు, టెంటు, పారా, గడ్డపార వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, సీఐటీయూ జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్,వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని తేజా టాలెంట్ స్కూల్‌లో మంగళవారం తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర సభ్యులు కుంభం శ్రీను, జిల్లా అధ్యక్షుడు కంపల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, ఈ హక్కును వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

లేఅవుట్ ప్లాన్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణ పరిధిలో గల పలు లేఅవుట్లను టౌన్ ప్లానింగ్ అధికారితో కలిసి మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2020,2021,2022,2023 సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న మున్సిపల్ చట్ట ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా, ఇప్పటి వరకు లేఅవుట్లలో ఉండాల్సిన వసతులు రోడ్లు, డ్రయినేజీ, ఎలక్ట్రిసిటీ, పూర్తి చేయని లేఅవుట్ యజమానులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇచ్చిన సమయంలో పూర్తి చేయని లేఅవుట్లకు అనుమతులు పూర్తి స్థాయిలో తొలగించడం జరుగుతుందన్నారు.గతంలో లే అవుట్లను తనిఖీ చేయడంలో అలసత్వం వహించిన సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలకు త్వరలో పూర్తి స్థాయి నివేదిక పై అధికారులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య, మున్సిపల్ సిబ్బంది బుచ్చిబాబు, ఖదీర్, పరుశరామ్, నాయకులు అజయ్, క్రాంతి పాల్గొన్నారు.



ప్రతి ఉద్యోగి ఐటీటీడీఎస్ చేయించుకోవాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో ఉన్న అన్ని శాఖల డీడీఓలు, సిబ్బంది విధిగా ఆదాయపు పన్ను చెల్లింపుతో పాటు టీడీఎస్ చేయించుకోవాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కోశాధికారి రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆదాయపు పన్ను టీడీఎస్ వర్క్‌షాప్‌లో కలెక్టర్ మాట్లాడారు.ప్రతి ఉద్యోగి ముందుగానే ఆదాయపు పన్నును 12 నెలలుగా విభజించి ప్రతినెల వేతనం ద్వారా ఆదాయపు పన్ను శాఖకు చెల్లించి తదుపరి ప్రతి త్రైమాసానికి టీడీఎస్ 24 క్యూ చేయించుకోవాలని సూచించారు. ఆదాయపు పన్ను చెల్లించి టీడీఎస్ చేయించుకోకపోతే రోజుకు రూ.200 చొప్పున అపరాధ రుసుంకు సంబంధించిన నోటీసులు అధికారులకు అందుతాయని తెలిపారు.అదేవిధంగా ఆన్‌లైన్ ద్వారా డీడీఓలు ఫామ్ 16 ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగి విధిగా ఫిబ్రవరి వేతనంలో పన్ను మినహాయింపు చేసి ఆదాయపుపన్ను శాఖకు అందజేయాలని సూచించారు.హైదరాబాద్ నుండి వచ్చిన ఆదాయపు పన్ను అధికారులు మానస్ రంజన్‌బెహ్రా, పొలియన్ హాంగ్ ఆదాయపు పన్ను విధివిధానాలపై అలాగే 24 క్యూ టీడీఎష్ ట్రసెస్ పోర్టల్ ఎలా వినియోగించాలానే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, జిల్లా ఆదాయపు పన్ను శాఖ అధికారి ప్రకాష్‌శర్మ, ఏటీఓలు అనిల్‌కుమార్, శ్రీనివాస్,ఎస్‌టీఓలు, ఇన్‌స్పెక్టర్స్ వీరేందర్, కిరణ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సకల వసతులు... కార్పొరేట్ స్థాయిలో సర్కారు విద్య

- క్రీడలు,యోగా,ధ్యానం.... ఇలా అన్నింట్లోనూ తర్ఫీదు
- విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్న

తుంగతుర్తి బాలుర గురుకుల పాఠశాల, కళాశాల

నవతెలంగాణ-తుంగతుర్తి

పక్కా భవనం... విశాలమైన తరగతి గదులు,క్రీడా ప్రాంగణం...నాణ్యమైన విద్య..సాంస్కృతిక,క్రీడాంశాల్లో ప్రత్యేక శిక్షణ... పౌష్టికాహారం... ఆరోగ్యం పై నిరంతర పర్యవేక్షణ! ఇదేదో సంపన్న వర్గాల స్కూల్ల సంగతి కాదు!విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా పీల్చి పిప్పిచేసే కార్పొరేట్ పాఠశాలలకు భిన్నంగా... కార్పొరేట్ స్థాయి విద్య బోధనను తలదన్నేలా ప్రభుత్వం నిర్వహిస్తున్న



తుంగతుర్తి బాలుర గురుకుల పాఠశాల ఘనత.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2002వ సంవత్సరంలో ప్రారంభించిన తుంగతుర్తి గురుకుల పాఠశాల నాడు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉండేది. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నేడు ఇంటర్ వరకు కొనసాగుతుంది. మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో చదివించలేని ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులకు వరంగా మారింది. గురుకుల పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో వివిధ హోదాలలో ఉన్నారు. మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించే క్రీడలు టాలెంట్ టెస్ట్ వివిధ ప్రతిభ పోటీలలో ప్రతిభ కనపరుస్తూ మిగతా గురుకులాలకు ఆదర్శంగా నిలుస్తున్నది తుంగతుర్తి గురుకుల పాఠశాల. ఇటీవల జన విజ్ఞాన వేదికసైన్స్ వారు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు చెకుముకి టెస్టులో పాల్గొన్న ఎనిమిదో తరగతి విద్యార్థి యశ్వంత్ 9వ తరగతి విద్యార్థి సాయి రెడ్డి పదవ తరగతి విద్యార్థి రామ్‌శంకర్‌లను పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, సైన్స్ ఉపాధ్యాయ బృందం సైదులు,కృష్ణ, సురేష్,ఉప్పలయ్య,శ్రీధర్, శ్రీనివాసులు అభినందించి ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర గణిత శాస్త్ర ఫోరం సూర్యపేట వారు నిర్వహించిన పోటీల్లో సూర్యతేజరెడ్డి ప్రథమ స్థానం సాధించారు.ఈ మేరకు ప్రిన్సిపాల్ సతీష్ గణిత ఉపాధ్యాయ బృందం శేఖర్‌రెడ్డి, నరసింహ, సుధాకర్,శ్రీనివాస్,మనిత విద్యార్థిని అభినందించి ఘనంగా సన్మానించారు.

కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు

ఒక్కో విద్యార్థిపై ప్రతి సంవత్సరం రూ.లక్షకు పైగా ఖర్చు చేస్తూ పౌష్టికాహారం,తగిన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు అవసరమైన పుస్తకాలు,నోట్‌బుక్స్, దుస్తులు, కాస్మోటిక్స్ కల్పించడం జరుగుతుంది.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టి అనారోగ్య సమస్య వస్తే ఆయా కేంద్రాల్లో మందులు ఇస్తూ, హెల్త్ మానిటరింగ్ విభాగం ద్వారా తగిన సూచనలు అందిస్తూ, వారి ఆనారోగ్య తీవ్రతను బట్టి నిపుణుల బృందంతో వైద్య సేవలు అందించడం జరుగుతుంది.

పేదవిద్యార్థుల ఆశయాల సాధనకు అనుకూలంగా గురుకుల పాఠశాల

తుంగతుర్తి గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సతీష్

మా పాఠశాల పేద విద్యార్థుల ఆశయాల సాధనకు అనుకూలంగా ఉంటుంది.కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం తగ్గించి విద్యకు ప్రాధాన్యతనిస్తుంది.విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే విధంగా ఉంటుంది.గురుకులంలో జరిగిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో ఈ ఉన్నత ఫలితాలు సాధించడం జరుగుతుంది. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు.ఇక ముందు కూడా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తాం.



నేడు రాష్ట్ర మంత్రుల పర్యటన

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నట్లు ఆర్డీవో జగదీశ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెలిప్యాడ్ ఏర్పాటు పనులను ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదు నుండి ఉదయం 10 గంటల 45 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా హుజూర్ నగర్‌కు రానున్నారు.హుజూర్‌నగర్ పట్టణంలోని వంద పడకల వైద్యశాలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జరిగే సమీక్షలో పాల్గొంటారు. నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీసి పలు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వనున్నట్లు తెలిసింది.కాగా రాష్ట్ర మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డితో పాటు డీఎస్పీ ప్రకాశ్, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వనుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని పొందాలని సూచించారు.విద్యుత్ అధికారులే నేరుగా లబ్దిదారుల ఇంటికి వచ్చి ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్ జిరాక్స్‌పత్రాలను తీసుకుంటారని తెలిపారు. ఈ రెండు పత్రాలను విద్యుత్ శాఖ అధికారులు లేదా సిబ్బందికి అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనిపించని పంచాయతీ కార్యదర్శులు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయ పరిచడమే కాకుండా సమగ్ర సమాచారం సేకరించి ప్రజాప్రతినిధులకు అందించడానికి.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించి ఇటీవలే వారిని రెగ్యులర్ చేసి జీతాలు సైతం పెంచిన విషయం తెలిసిందే. పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ పరిధిలోనే నివసిస్తూ గ్రామ పంచాయతీ ఆధీనంలో పనిచేయాలి. అయితే ఈ నిబంధనలను తుంగలో తొక్కి వాటికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు పంచాయతీ కార్యదర్శులు. ఐదు రోజుల కింద సర్పంచుల పదవి కాలం ముగిసిన పోవడంతో గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో ఉండటం లేదని ఆరోపణలున్నాయి.మల్టీపర్పస్ వర్కర్లలోనే తమకు అనుకూలంగా ఉన్నవారికి ఒకరికి సగం బాధ్యతలు అప్పగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ తీరు మండలంలో ప్రత్యక్షంగా కనబడుతోంది. దీంతో ఇప్పటికీ కొన్ని పంచాయతీల్లో మల్టీపర్పస్ వర్కర్లదే హవా కొనసాగుతోంది.దీనంతటికి కారణం మండల అధికారుల నిర్లక్షమేనని స్పష్టమవుతోంది. కమీషన్లకు కక్కుర్తి పడి కార్యదర్శులను పర్యవేక్షించాల్సిన మండల అధికారులే వారు చేస్తున్న తప్పులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.మంగళవారం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీ లను పరిశీలిస్తే ఉదయం 11గంటలు దాటుతున్న గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేసి పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో లేకపోవడం విశేషం.గతంలో పంచాయతీ కార్యదర్శులతీరుపై వార్తలు వచ్చినప్పటికి, కొంతమంది మండల అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు వారిని సమర్ధిస్తు వారిని వెనకేసుకొని రావడం ఆశ్చర్యం కలిగిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ విధులను బాధ్యతారహితంగా వ్యవహరించడమే కాక వారి విధులను సైతం మల్టీపర్పస్ వర్కర్లకే అప్పగిస్తూ వాళ్ళు మాత్రం మొక్కుబడికి కార్యాలయానికి వస్తుండడంతో అలాంటి పంచాయతీ కార్యదర్శులు మాకెందుకని, ఇటువంటి వారిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏమైందని వివిధ గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఇటువంటి బాధ్యతలేని కార్యదర్శులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని,గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలని అభివృద్ధి దిశలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు..



గ్రామపంచాయతీలో అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటా

ఎంపీవో గోపి

ఉదయం 9గంటలకు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలలో విధులకు హాజరు కాక పోతే చర్యలు తీసుకుంటాం.

జాతీయ నులిపురుగుల నివారణపై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఒంద్రంలో మంగళవారం ఈ నెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగులు నివారణ కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయులకు, ఆశా కార్యకర్తలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ 1నుండి 19 సంత్సరాలా పిల్లలలో ఎక్కువగా పరాన్నజీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కొంకిపురుగులు, ఏలిక పాముల నివారణ కోరకు 1నుండి 2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర,2నుండి 19సంత్సరాల పిల్లలకు అల్బెండజోల్ 400 మాత్రలు అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ నిర్వహిస్తామన్నారు.వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేది వరకు 9నెలల నుండి 5 ఏండ్ల పిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని ఆరునెలలకోసారి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓఎల్ చరణ్‌నాయక్, ఎంఎల్ పీలు,ఆరోగ్యసిబ్బంది, పాల్గొన్నారు.


మోతెలో...

మోతె: ఈ నెల 12వ తేదీ నుండి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి నాగరాజు తెలిపారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీటీచర్లకు,ఆశావర్కర్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సీత,హెచ్‌ఎస్ కమలమ్మ, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన జయ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

డిసెంబర్ 5 వ తేదీన సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా పట్టణంలో నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలలో జయ ఐ టీఒలంపియాడ్ స్కూల్ నుండి 28 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభని కనబరిచి 28 బంగారు పతకాలను సాధించారు. ఇందులో 12 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు అర్హత మంగళవారం సాధించి సత్తా చాటారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు.5వ తరగతి నుండి సిహెచ్ నందు, ఎస్కె జాహిద్.6వ తరగతి నుండి ఎన్ యశస్విని, సిహెచ్ వేద శ్రీ. 7వ తరగతి నుండి బి మోక్షిత, పి. యుక్త శ్రీ. 8వ తరగతి నుండి ఎస్కె హీరాతన్విర్, కె మణికంఠ. 9వ తరగతి నుండి కె శరణ్య, డి లక్ష్మీ హాసిని, సిహెచ్ అక్షయ్, 10వ తరగతి నుండి జి లోకేష్‌లు రెండో లెవెల్ అర్హత సాధించి సత్తా చాటారన్నారు.ఈ సందర్భంగా ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లాపద్మ, బింగిజ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్‌లో కూడా సాధిస్తామన్నారు.తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల కలెక్టర్ అభినందనలు



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రానికి చెందిన పెండెం ఆకర్ష్ ఈనెల 28, 29 తేదీల్లో గోవాలో జరిగిన నేషనల్ ట్రైక్వాండో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అభినందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవాలో జరిగిన జాతీయ ట్రైక్వాండోలో గోల్డ్ మెడల్, అండర్ 20 వాలీబాల్‌లో గోల్డ్ మెడల్, బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్, మూడు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయం ఏవో జగన్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎండి ఖదీర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్మిక పోరాటాలకు మద్దతివ్వండి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

కార్మిక పోరాటాలకు మద్దతు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. మంగళవారం సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని తాసిల్దార్, ఏపీవో,పిఎస్సి డాక్టర్లకు సమ్మె నోటీసులు అందజేశారు.ఈనెల 16 అఖిలపక్ష పార్టీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు అధికారులు సహకరించాలని కోరారు. ప్రతి కార్మికునికి నెలకు రు.26 వేల కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్మిక హక్కులను కాలరాయా చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. 16 నిర్వహించనున్న సమ్మెకు అధికారులు ఆయా శాఖలో పనిచేసిన కార్మికులకు సహకరించాలని కోరారు. సమ్మె నోటీసులు అందజేసిన వారిలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య, మండల కన్వీనర్ రాచకొండ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని సిటీ మోడల్‌గా తీర్చిదిద్దుతా

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ సిటీ మోడల్ లాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు 40 సంవత్సరాల చరిత్రను తిరగరాసి, భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేశారని, వారికోసం శక్తివంతన లేకుండా కృషిచేసి, భువనగిరి నియోజకవర్గం లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, ప్రజలకు సేవ చేయనున్నట్లు, హైదరాబాదులో ట్యాంక్ బండ్ లాగా ప్రతి మండలంలో ఒక ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రేరణతో రాజకీయాల్లోకి..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. గతంలో వలిగొండ దేవాలయంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మీరు రాజకీయాల్లోకి రావాలని ప్రజలు కోరగా, ప్రజల కోరిక మేరకు రాజకీయాల్లోకి వచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు భువనగిరి జిల్లా దగ్గరలో ఉందని ఐటీ రంగాన్ని ప్రోత్సహించనున్నట్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లాగా కాకుండా ప్రజల వద్దకే పాలన అందిస్తామని, సంక్షేమ పథకాలలో అర్హులు ఉంటే ఎవరి పైరవీలు లేకుండా వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గతంలో పనిచేసిన కాలంలో ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో సుమారు రెండు కోట్ల పైగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, బాధితులకు అండగా నిలిచారు.

కుంభం ఫౌండేషన్ ద్వారా బాధితులకు చేయూత..

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకోవడానికి ఆర్థిక సహకారం అందించారు. ముఖ్యంగా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కరోనా సమయంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రోగుల కోసం అంబులెన్సు ఏర్పాటు చేసి, వారికి వైద్య సహాయం అందించారు. ఆక్సిజన్ సిలిండర్ల కొరత సమయంలో సొంత డబ్బులతో ఎంతోమంది పేదవారికి సిలిండర్లను అందజేసి సుమారు వందకు మందికి పైగా



ప్రాణాలను కాపాడారు. 2018 వ సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ, ఏ మాత్రం అధైర్యం పడకుండా కార్యకర్తలకు భరోసానిస్తూ, వారికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న వారికి ప్రమాదం సంభవించినప్పుడు వారి వైద్య ఖర్చులను భరించి వారిని ఆదుకున్నారు.

అలుపెరుగని పోరాటం..

నియోజకవర్గ సమస్యలపై కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా



బునాది గాని కాలువ కోసం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. బీబీనగర్ ఎయిమ్స్ కోసం ఎయిమ్స్ నుంచి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించారు. తిమ్మాపురం నిర్వాసితులకు అండగా నిలిచారు. తిమ్మాపురం భూ నిర్వాసితులు చేపట్టిన దీక్షలకు మద్దతు తెలిపి, గతంలో వారికి నష్టపరిహారం రావడానికి కృషి చేశారు.

నాటి పోరాట ఫలితమే నేడు ఎమ్మెల్యేగా గెలుపు..

15 సంవత్సరాలుగా రాజకీయాలలో సేవ చేస్తూ, 9 సంవత్సరాలుగా ప్రత్యక్షంగా జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా భువనగిరి నియోజకవర్గ సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేశారు. ప్రజల నుంచి ఆయనకు మంచి స్పందన లభించింది. కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేసిన అనేక సేవా కార్యక్రమాలకు ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించారు. భువనగిరి నియోజవర్గ అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు కలిసి నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని కోరారు.

నియోజకవర్గం అభివృద్ధి కోసం సమీక్షలు..

తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శంగా నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులతో నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, అధికారులకు దిశా, నిర్దేశం చేస్తున్నారు. భువనగిరి నియోజవర్గం అభివృద్ధి చెందేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిస్తున్నారు. తనపై నమ్మకం వచ్చి గెలిపించినందుకు తమపై మరింత బాధ్యత పెరిగిందని, అందుకు భువనగిరి ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు.



నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా వసతి గృహాల నిర్వహణ ఉండాలని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే వార్డెన్లను, అధికారులను హెచ్చరించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లు, సంక్షేమ అధికారులతో ఆయన సమావేశమై వసతి గృహాల పనితీరును సమీక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా వసతి గృహాల నిర్వహణ జరుపాలని, విద్యార్థులతో స్నేహ పూర్వక వాతావరణంలో, ఆరోగ్యకరమైన విషయాలను పంచుకోవాలని, విద్యార్థులకు గార్డియన్ గా ఉన్న మీరు వెనుకబాటు ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మీరు చేసే పనిని సేవా భావంగా భావించాలని, అబ్నార్మల్‌గా వున్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు తెలియచేసి ప్రత్యేకంగా మాట్లాడాలని, తరచూ పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫిర్యాదుల పట్ల అలక్ష్యం చేయవద్దని, ఫిర్యాదులను విచారించాలని, విద్యార్థులలో అభద్రతాభావం కలుగకుండా చూడాలని, తీవమైన ఫిర్యాదులను అసలు తిరస్కరించకూడదని, మీ ఆధీనంలో ఉన్న సిబ్బంది, వారి ప్రవర్తనలను పరిశీలిస్తుండాలని, సాయంత్రం 5 గంటల తరువాత ఎవరినీ వసతి గృహాలలోనికి అనుమతించవద్దని, కూరగాయలు, వసతులు సమకూర్చే వారిని సైతం పగటి సమయాలలోనే అనుమతించాలని, బయటివారిని అసలు అనుమతించకూడదని తెలిపారు. కౌన్సిలింగ్ అవసరమున్న చోట ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, కౌన్సిలింగ్ ఇప్పించాలని, కౌన్సిలింగ్ సెషన్స్ ద్వారా విద్యార్థులలో మనోధైర్యం పెరిగేలా కృషి చేయాలని, తల్లిదండ్రులు దూరంగా ఉన్నందున మీరే వారికి ధైర్యంగా ఉన్నామనే విషయం వారికి అర్థమయ్యేలా మీ ప్రవర్తన ఉండాలని సూచించారు. అలాగే పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, వీక్ గా ఉన్న వారి పట్ల అదనపు క్లాసులు కల్పించాలని ఆదేశించారు. వసతి గృహాలలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని, లోటు పాట్లు లేకుండా వసతులు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, ఎస్.సి కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్యాంసుందర్, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారి యాదయ్య, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లు పాల్గొన్నారు.

విద్యార్థుల సూసైడ్ లెటర్‌పై అనుమానం ఉంది

- దోషులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల ఘటనపై



పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను బయటకు తీయాలని, విద్యార్థుల సూసైడ్ లెటర్‌పై అనుమానం ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం ఉదయం వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో ఆమె భువనగిరిలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ హాస్టల్లో ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న సిబ్బంది ఇతరులతో సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది మాట్లాడుతూ తను గదులను శుభ్రపరచి కూరగాయలు తరిగి ఇంటికి వెళ్లిపోయామని వివరించారు. విద్యార్థులు భోజనానికి రాకపోవడంతో గదిలోకి వెళ్లి చూస్తే వారు చున్నీతో ఆత్మహత్య చేసుకున్నట్లు విద్యార్థులు చూశారని తెలిపారు. వెంటనే వారిని కిందికి తీసి హాస్పిటల్ తీసుకెళ్లారని వివరించారు. పోలీసులకు, పేరెంట్స్‌కు ఆలస్యంగా ఎందుకు చెప్పారని కవిత ఆమెను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ ఇద్దరు పదవ తరగతి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని హృదయ విదారకరమని ఆవేదన వ్యక్తపరిచారు. విద్యార్థులు మృతి , సూసైడ్ లెటర్ , ఇక్కడ హాస్టల్లో పరిసరాలు అనుమానస్పదంగా ఉన్నాయన్నారు. సంఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న పోలీసులు సరైన కారణాలు లేవని చెప్పడం విచారణ సరిగ్గా లేదన్నారు. బాలికల తల్లిదండ్రులు చేసిన అనుమానితులపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా మరింత భద్రతా చర్యలు తీసుకోవాలని జాగృతి పక్షాన బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలను బలపరచండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగునర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించు ప్రజాపోరాటలను బలపరిచి సీపీఐ(ఎం) ఉద్యమ నిధికి విరాళాలు అందజేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీపీఐ(ఎం) చేపట్టిన ఇంటింటి సీఎం కార్యక్రమం జయప్రదం చేయాలని అలాగే ప్రజాపాలన ప్రజా పోరాటాలకు ఉద్యమ నిధికి విరాళాలు అందించాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా నెలకొన్న అనేక సమస్యలను అధ్యయం చేసి ఆందోళన కార్యక్రమాల పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు, కార్మికులు, రైతు కూలీలు, మేధావులు, కర్శకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విరాళాలు అందించాలని కోరారు. గత పది సంవత్సరాలు టీఆర్ఎస్ పాలనవైఫల్యాలు వాగ్దానాలు అమలులో వెనుకబాడుతనం మూలంగా ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని అంటగట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాలు ఆచరణలో పెట్టేందుకు ప్రభుత్వం పూనుకొని సంక్షేమ పథకాలను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిశీలిస్తే అసంపూర్తి పనులే చాలా మిగిలి ఉన్నాయని తెలిపారు. బీబీనగర్ ఏయిమ్స్, బస్వాపురం ప్రాజెక్టు, బునాది గాని కాలువ, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాల్వ, నక్కలగండి ఎత్తిపోతల పనులు నేటికీ పూర్తి కాలేదని వెంటనే అసంపూర్తిగా ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ పనులను ప్రారంభించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి సర్కారు పాలన గాడి తప్పింది అని అన్నారు. ఏకపక్ష విధానంతో నియంతృత్వం వైపు కొనసాగుతుంది అని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి ప్రజలపై మోయలేని బారాలు వేస్తూ కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తు కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని కావున రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మతోన్మాద రాజకీయ ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ రైతులు ఐక్యంగా ఉండి ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి సభ్యులు కందడి దేవేందర్ రెడ్డి, సంధెల రాజేష్, టంటం వెంకటేష్, నాయకులు బండారు శ్రీరాములు, మందకి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బూడిద నాగరాజు జన్మదిన వేడుకలను యాదగిరిగుట్ట బీర్ల నిలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. సహృదయ అనాధ వృద్ధాశ్రమం రాయగిరిలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్, భరత్ గౌడ్, బూడిద భాస్కర్, నరసింహ, మధు ఉన్నారు.

అసంపూర్తి కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యండి జహాంగీర్

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



నవాబుపేట రిజర్వాయర్ కాల్వల కోసం భూములు కోల్పోయిన రైతులకు 2013 చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించి గుండాల మండలంలో అసంపూర్తిగా వదిలివేసిన సాగునీటి కాలువల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం వివిధ గ్రామాల్లో అసంపూర్తిగా వదిలివేసిన పనులను పూర్తి చేయుటకు రాబోయే బడ్జెటు సమావేశాల్లో చర్చించి అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రస్తుత మార్కెట్లో ఉన్న రేట్లకు అనుగుణంగా నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు,మండల కమిటీ సభ్యులు యండి ఖలీల్,బత్తిని బిక్షం తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సు కార్మికులకు పిలుపునిచ్చింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో కార్మిక సంఘాల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఐఎన్‌టియుసి, ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి సంఘాల నాయకత్వం ఈ సదస్సులో పాల్గొన్నాయి. ఈ సదస్సులో పలు తీర్మానాలు ఆమోదించారు. ఆలేరు ఫిబ్రవరి 09, చౌటుప్పల్ ఫిబ్రవరి10, యాదగిరిగుట్ట ఫిబ్రవరి11న రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని సదస్సు నిర్ణయించారు. ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ,, ఎఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి యండి ఇమ్రాన్, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్, ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, టిఎన్ టియుసి రాష్ట్ర నాయకులు రేగు బలనర్సింహ మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఘాటుగా స్పందించారు. ఈ సదస్సుకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు చంద్రన్నలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించడం జరిగింది. ఈ సదస్సులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ,ఐ ఎన్ టి సి జిల్లా నాయకులు మురళి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ ,నాయకులు వెంకటేశ్, ఇంజ హేమలత,శోభన్ , ఐ ఎఫ్ టి యు నాయకులు రామచంద్రం, సి ఐ టి యు నాయకులు ఎల్లన్న, గిరి, సంతోష్ పాల్గొన్నారు.

నేతన్నల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి



భూదాన ఉద్యమానికి నాంది పలికి నేడు చేనేత వస్త్రాలకు ప్రపంచ ప్రఖ్యాంధిగాంచిన భూదాన్ పోచంపల్లి అభివృద్ధికి, నేతన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. యునెస్కో ద్వారా పర్యాట గ్రామంగా ఎంపికైన పోచంపల్లిలో పర్యాటకులను మరింత ఆకర్షించే అందుకు పోచంపల్లి పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండిగా మార్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి ఏడి విద్యాసాగర్ తాసిల్దార్ వీరాబాయి ఎంపీడీవో బాలశంకర్ పబ్లిక్ హెల్త్ డి మనోహర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ఇంజనీర్ల వెంకటేశ్వర్లు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆర్డబ్ల్యూఎస్ అన్ని శాఖలసంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం కౌన్సిలర్ మోటి రజిత రాజు భానుమతి విష్ణు భారత లవ కుమార్ మరి నర్సింహారెడ్డి గుణిగంటి రమేష్, ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులవి మతిస్థిమితం లేని మాటలు

- అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- పలు చోట్ల బాల్కసుమన్ దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టలో..

బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారని, సీఎం రెవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్మే బాల్క సుమన్ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. యాదగిరిగుట్ట లోని తన నివాసంలో ఏర్పాటు చేసి మీడియా సమావేశం లో మాట్లాడిన ఆయన రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే సీఎం రేవంత్ పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు ఎరుకల హెమెందర్ గుండ్లపల్లి భరత్, ముఖ్యర్ల మల్లేష్ ,బందారపు బిక్షపతి, బుడిద బాస్కర్ ,గుండు నర్సింహ్మా ,బిట్టు హరిష్,గుడ్ల నరేష్,ముఖ్యర్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

భువనగిరి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, దొర కెసిఆర్ బానిస బాల్క సుమన్ నిన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజహార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తొర్రి సురేష్, నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజ్, ఎండి సలావుద్దీన్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలో నీ అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దహనం చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, వల్లంబట్ల రవీందర్, గోలి రాంరెడ్డి, గూడెపు పాండు, గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, ఆసర్ల మత్స్యగిరి, పూలపల్లి భీష్మారెడ్డి, బండారి నవీన్, పరిగల మధు, పయ్యావుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చెన్నూరు బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యాలను ఖండిస్తూ యువజన కాంగ్రెస్



భువనగిరిలో..

ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను భువనగిరి చౌరస్తాలో దహనం చేశారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్ ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య జిల్లా కన్వీనర్ గుణిగంటి రమేష్



రాజాపేటలో..

మండల అధ్యక్షుడు గునిగంటి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గ్యార సందీప్ మరియు కార్యదర్శి చీరాల సుధీర్ జిల్లా కార్యదర్శి జింకల కుమార్ ఎన్‌యూఐ అధ్యక్షులు కుక్క అరుణ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాస్ కీర్తి సంజీవ బుడ్డ యాదగిరి అంకం సాయి అదేపు అరవింద్ పెంట నవీన్ చెరల మహేందర్ వేముల నరేశ్ కస్తూరి భాస్కర్ సీత భాను నాగరాజు రాము విజయ్ తదితరులు పాల్గొన్నారు

రాజాపేట: మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ కూడలి వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, టిఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, మహిళా మండల శాఖ అధ్యక్షురాలు నాగారం రేణుక, నమిల కేదారి, పోలోజు విజయలక్ష్మి, సంధిల బాలరాజు, లక్ష్మీ బాయి, కొక్కొండ సిద్దులు, చల్లూరు సుధాకర్, బాల నరసయ్య, కాల్వపల్లి పాండు, సింగారం అత్తవెల్లి శ్రీకాంత్, ఫిషర్ సొసైటీ మండల అధ్యక్షులు రేపాక తిరుపతి, ఏమ్మా బీరప్ప, పుట్టపర్తిని భద్రయ్య, పెద్దోళ్ల ప్రభాకర్, కాకి రెడ్డి రమేష్, పోచయ్య, బూరుగుపల్లి మాజీ ఉపసర్పంచి వెంకటేశం, రంగ పాండు, నరిశెట్టి కనకయ్య, రామ్ గళ్ళ శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 07. 2024 | www.navatelangana.com

బొబ్బిలి యాదగిరి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక సమద్ చౌరస్తాకు చెందిన బొబ్బిలి ప్రింటింగ్ ప్రెస్ యజమాని బొబ్బిలి యాదగిరి(85) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. వీరి భార్య బొబ్బిలి వెంకటమ్మ భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. కొడుకు బొబ్బిలి ఉమామహేశ్వర్ సీనియర్ పాత్రికేయులుగా పనిచేస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ బర్రె జహంగీర్, మాజీ వైస్ చైర్మన్ నర్ల నర్సింగరావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కొలుపుల వివేకానంద జీవి శ్రీనివాస్ దుడుక రామకృష్ణ, వై ఎల్ ఎస్ ఎస్ బ్యాంక్ డైరెక్టర్లు సోమ రాజీ రెడ్డి, నువ్వుల సుధాకర్, మాజీ కౌన్సిలర్ చందా మహేందర్ పడమటి జగన్ మోహన్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-గుండాల



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై, వామపక్ష, ప్రజాతంత్ర వాదులు చేసే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షత జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో అనేక సమస్యలతో ప్రజలు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో వున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికల గురుకులానికి సొంత భవనం నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల సొంత భవనం ప్రభుత్వం వెంటనే నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో రేకుల షెడ్డులో విద్యాబోధన చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ విద్యారంగంలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు, కనీస అవసరాలు బోధన ఆలయాలను నిర్మించడంలో నిర్లక్ష్య వహిస్తుందని విమర్శించారు. గురుకులంలో ఉన్న విద్యార్థులకు మెస్ చార్జీలు 35 రూపాయలుగా చెల్లిస్తున్నారని, ఇంత తక్కువ మెస్ ఛార్జీతో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం అసాధ్యమని అన్నారు. కనీసం 6 నుండి 7వ తరగతి వరకు 50 రూపాయలు మెస్ చార్జీ ఇవ్వాలని, 7 నుండి 10 తరగతి విద్యార్థులకు 70 రూపాయలు మెస్ ఛార్జి చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నతమైన విలువలతో కూడినటువంటి విద్యా అందించడంలో గురుకులాలు ముందు ఉంటాయని పేర్కొన్నారు. గురుకులాలకు మంచి సదుపాయాలతొ భవనాలు నిర్మించడం లో ప్రభుత్వం శ్రద్ధ చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ ఇక్బాల్ ,సిపిఎం పట్టణ నాయకులు మొరీగాడి రమేష్ ,తాళ్లపల్లి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కాసుల నరేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చేన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సిండి'కేటుగాళ్లు'



- పత్తి రైతులకు టోకరా
- జిన్నింగ్ మిల్లులే సీసీఐ కేంద్రాలు
- కేంద్రాల వద్దనే వ్యాపారుల కొనుగోళ్లు
- తూకాల్లో భారీ మోసాలు
- జిన్నింగ్ మిల్లులు చెప్పిందే అధికారుల నమోదు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

వ్యాపారుల మాయాజాలంలో పత్తి రైతులు చిత్తవుతున్నారు.జిన్నింగ్ మిల్లుల్లోనే సీసీఐ కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుండడంతో పత్తి అమ్మకాల్లో భారీ మోసాలు జరుగుతున్నాయి. పత్తి అమ్మకాల్లో మార్కెట్ కమిటీలు, ప్రభుత్వ శాఖల అధికారులు అసలు పట్టించుకోకపోవడంతో వ్యాపారులది ఆడిందే ఆటగా..పాడిందే పాటగా మారింది. దీంతో పత్తి రైతులు వ్యాపారుల వలలో చిక్కుకుని తక్కువధరకు అమ్ముకుని ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

జిల్లాలో జిన్నింగ్‌మిల్లుల వ్యాపారుల కనుసన్నల్లోనే పత్తివ్యాపారం సాగుతోంది.సీసీఐ కేంద్రాల మాట అటుంచితే, వరి, మొక్కజొన్న రైతుల మాదిరిగా పత్తిగ్రామాల్లో అమ్ముకునేందుకు కొనుగోలుకేంద్రాలు లేవు. పండించిన మొత్తం పత్తిని సీసీఐ కొనుగోలు చేసే పరిస్థితీ లేదు. దీంతో జిన్నింగ్ మిల్లులే అడ్డాగా దళారుల హవా కొనసాగుతోంది. సీసీఐ కేంద్రాల్లో అధికారులు తేమశాతం, పత్తి నాణ్యతపేరుతో కోర్రీలు పెడుతుండడంతో రైతులు సీసీఐకి తీసుకెళ్లినా కొనే పరిస్థితి లేక అక్కడే ఉన్న దళారులకు ఏడికోకాడికి కాంటా వేస్తున్నారు. నిబంధనల పేరుతో సీసీఐ పెడుతున్న ఇబ్బందుల కారణంగానూ పత్తి వ్యాపారులకు అమ్మే పరిస్థితి ఏర్పడుతోందని రైతులకు వాపోతున్నారు.పత్తి సీసీఐ కేంద్రాలకు తరలించకుండానే బయటే అమ్మేసుకుంటున్నారు. జిల్లాలో జిన్నింగ్ మిల్లుల వ్యాపారుల కంట్రోల్‌లోనే పత్తి వ్యాపారం జరుగుతోంది. వ్యాపారులు గ్రామాలకు వెళ్లి పత్తి కొంటున్నారు. ఈ కొనుగోళ్లపై మార్కెటింగ్ శాఖ అధికారులు నిఘాలేదు.ఒకవేళ వ్యాపారులే కొన్నా సీసీఐ ధరకు తక్కువ కాకుండా చెల్లించాలి. రైతులు ఎలాగూ సీసీఐకి అమ్మరనే విషయం పసిగట్టి వ్యాపారులు తక్కువ ధర, తూకం, తేమ పేరుతో దగా చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, మల్లేపల్లి, దేవరకొండ, డిండి,చండూర్, నకిరేకల్, చిట్యాల, శాలిగౌరారం, మర్రిగూడ, హాలియా, పెద్దవూర, చింతపల్లి, తదితర ప్రాంతాల్లో మొత్తం 24 కాటన్ మిల్లులున్నాయి. ప్రభుత్వం 'ఎ'గ్రేడ్ క్వింటాలుకు రూ.7,020 గ్రేడ్-'బి'కి రూ.6,970గా నిర్ణయించింది.

గతేడాది కంటే పెరిగిన సాగు విస్తీర్ణం...

జిల్లాలో ఈ సారి 5,66,850 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. గతేడాది కంటే ఈసారి ఎక్కువే వేశారు.అయితే వర్షాలు లేక దాదాపు లక్ష ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. సాగుకు అన్ని రకాలా అనుకూలిస్తే సాధారణంగా ఎకరానికి 12నుంచి 20క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ఈ సారి అతివృష్టి, రోగాలతో ఎకరానికి 6క్వింటాళ్ల లోపే వచ్చింది. జిల్లాలో 39,44,251 క్వింటాళ్లకుపైగా దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు.

తేమశాతంతో కొర్రీలు...

సీసీఐ క్వింటాల్ పత్తి రూ.7,020 ఉండగా, సీసీఐ అధికారులు మాత్రం తేమ శాతం పేరుతో కొర్రీలు పెడుతున్నారు.సీసీఐ కొనని పత్తిని మిల్లు వద్దే వ్యాపారులు క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500కు కొని అదే పత్తిని మళ్లీ సీసీఐకి రూ.7,020కు అమ్ముతున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. వ్యవహారం అంతా దళారులు, మిల్లుల వ్యాపారులదే. మార్కెటింగ్ శాఖ యార్డుల్లో వసతులు కల్పించి వేలం ద్వారా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలి. కానీ జిల్లాలో ఇది ఎక్కడా అమలు కావడం లేదు. మార్కెటింగ్ శాఖ అధికారుల అనుమతిలేకుండా పత్తి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో జరగాల్సిన అమ్మకాలు జిన్నింగ్ మిల్లుల్లోని అంతర్గతంగా సాగిపోతున్నాయి. వ్యాపారులు చెప్పిన లెక్కలు అధికారులు రికార్డు చేసుకుంటున్నారు. దీంతో అటు రైతులకు, ఇటు మార్కెట్ కమిటీల ఆదాయానికి భారీ గండిపడుతోంది.

తత్కాల్ నమోదుతో వ్యాపారులకు వరం...

సీజన్ల వారీగా రైతులు పండించిన పంటల వివరాలను వ్యవసాయాధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఈ క్రమంలో నమోదులో చేసిన తప్పిదాలతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆన్‌లైన్‌లో రైతు పంట వివరాలు నమోదు కాకపోవడంతో సీసీఐలో పత్తిని అమ్ముకునే పరిస్థితి లేదు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులు పత్తి సీసీఐకి అమ్ముకునేందుకు తత్కాల్ పద్ధతిలో ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు ఏఈవో, ఆర్ఐలకు అవకాశం కల్పించారు. దీనిని ఆసరాగా చేసుకుంటూ దళారులు రైతుల వద్ద తక్కువ రేటుకు పత్తి కొని తత్కాల్ ధ్రువీకరణ పత్రా లను కూడా రైతుల పేరిట తీసుకుంటూ సీసీఐలో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. తత్కాల్ వ్యాపారుల మోసాల కు వరంగా మారింది. ఇలా వ్యాపారులు నయాదందాకు తెరలేపారు. పత్తి సాగు చేయకున్నా ఏఈవో, ఆర్ఐల వద్ద నమోదుచేయించుకొని బీనామీల పేర్ల మీద పత్తి విక్రయాలు జరుపుతూ రూ.కోట్లు గడిసున్నారు. దీనిపై అధికారులు నిఘా పెట్టకపోవడంతో రైతుల మోసపోతున్నారు. దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది.

తూకాల్లో భారీ మోసాలు....

మార్కెట్ కమిటీల అధికారుల పట్టింపు లేని ధోరణితో మిల్లుల్లో తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. వీటిపై అధికారుల పర్యవేక్షణ లేక బయట మార్కెట్ కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీల్లో అయితే వేలం పెట్టి ధరలను నిర్ణయించే అవకాశం ఉండేది. ప్రైవేట్ మిల్లుల్లో ఇదేమీ లేక వ్యాపారులు చెప్పిన ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. అడిగేవారే లేరు కదా? అని తూకాల్లోను మోసాలకు పాల్పడుతున్నారు. అన్ని జిన్నింగ్ మిల్లుల్లో వే బ్రిడ్జిపై తూకం చేసిన తర్వాత ఆన్‌లోడ్ చేస్తారు. ఈ తూకాన్ని రైతులకు అసలే చూపించరు. వారు వేసిన వెయిట్ ప్రకారమే బిల్లు వస్తుంది. మార్కెట్ అధికారులకు తెలిసే ఈ తతంగం జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

విచారణ జరిపిస్తాం

శ్రీకాంత్ జిల్లా మార్కెటింగ్ అధికారి

పత్తి కొనుగోళ్లలో అక్రమాలకు తావులేదు. జిల్లాలోని 7 జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయి. దళారుల నుంచి కొనుగోళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణల్లో వాస్తవం లేదు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు జరిగినట్లు ఆధారాలతో రైతులు ఫిర్యాదు చేస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.



'పది'లో 100 శాతం ఫలితాలు సాధించాలి

- ప్రత్యేక తరగతులు చేపట్టాలి
- అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఫలితాలు సాధించే విదంగా కృషి చేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెరుగైన విద్యానందిస్తున్నామని పిల్లలకు నూరు శాతం ఫలితాలు ఉండాలని సూచించారు.పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రత్యేక తరగతులు చేపట్టాలని , కొన్ని సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యనందించాలన్నారు.జిల్లా, మండల స్థాయి విద్యా శాఖాధికారులు అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో నిరంతరం తనిఖీలు చేపట్టి పర్యవేక్షించాలన్నారు.హైదరాబాద్ రోబోటిక్స్ అకాడమీ కింద జిల్లాలో ఎంపికైన 10 పాఠశాలల్లో కోదాడలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్, సూర్యాపేటలోని జెడ్పీహెచ్ఎస్, జీహెచ్ఎస్‌జీజేఎం, జీహెచ్ఎస్ఎంఎం, జీహెచ్ ఎస్ హనుమనగర్, జీహెచ్ఎస్ నెం.2, చివ్వెంల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కుడకుడ, జెడ్పీహెచ్ఎస్ చివ్వెంల, కేజీబీవీ చివ్వెంల పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు రోబోటిక్స్ అకాడమీ ద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట మున్సిపాలిటీ

- సందర్శించిన షాద్‌నగర్ చైర్మెన్,కౌన్సిలర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని షాద్‌నగర్ మున్సిపల్‌చైర్మెన్ కొందూరి నరేందర్ అన్నారు. వ్యర్థాలను వేరు చేసి బ్రిక్స్ తయారు చేయడం మరియు కంపోస్టు ఎరువులను తయారు చేయడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం పొందడం హర్షణీయమన్నారు. షాద్ నగర్ మున్సిపల్ చైర్మెన్ ఆధ్వర్యంలో కమీషనర్ ,కౌన్సిలర్లు మంగళవారం పట్టణంలో పర్యటించిన వారు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.బాలెంల సమీపంలో వున్న మున్సిపాలిటీ డంపింగ్‌యార్డ్‌ను షాద్‌నగర్ కౌన్సిలర్ల బృందం సందర్శించి అక్కడ చెత్తవ్యర్థాలను వేరుచేసే విధానాన్ని పరిశీలించారు.జమునానగర్‌లో వున్న ఘనవ్యర్థాల ప్లాంట్‌ను కౌన్సిలర్‌ల బృందం సందర్శించి అక్కడ పొడిచెత్త ప్లాస్టిక్ వ్యర్థాల నుండి బ్రిక్స్ ,ప్లాస్టిక్ మ్యాట్‌లను తయారుచేసే విధానాన్ని, కంపోస్టు ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్లాంట్‌లో చెత్త నుండి బ్రిక్స్ తయారు చేయడం ,ఎరువుల అమ్మకం ద్వారా మున్సిపాలిటీకి ప్రతి ఏటా ఆదాయం వస్తుందని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి వారికి వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ప్లాంట్ గురించి షాద్‌నగర్ చైర్మెన్,కౌన్సిలర్లకు వివరించారు. అనంతరం మినీట్యాంక్ బండ్ పక్కనే వున్న మహా ప్రస్తానాన్ని సందర్శించారు.విశాలమైన ప్రదేశంలో చుట్టూ చెట్లు, గార్డెన్ మధ్యలో ఏర్పాటు చేసిన మహాప్రస్థానం సుందరమైన పార్క్ మాదిరిగా వుందని షాద్‌నగర్ చైర్మెన్, కౌన్సిలర్లు ప్రశంసించారు. మహాప్రస్థానంలో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను కమిషనర్ రామాంజుల రెడ్డి వారికి వివరించారు. అనంతరం సద్దల చెరువు మినీ బోటింగ్ లో పాల్గొన్నారు. తరువాత జమ్మిగడ్డ లో నెలకొల్పిన అండర్‌గ్రౌండ్ ద్వారా వచ్చే డ్రెయినేజీ నీటిని శుద్ధి చేసే ఎస్‌టీపీ ప్లాంట్‌ను కౌన్సిలర్ల బృందం సందర్శించింది. పట్టణంలోని ఏడు వార్డుల నుండి వస్తున్న డ్రెయినేజీ నీరు వివిధ దశలలో శుద్ధి చేస్తున్న విధానాన్ని కమిషనర్ వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ చామ వెంకన్న, సూర్యాపేట మున్సిపాలిటీ శానిటరీఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సతీష్, ఆర్ఐ శివరాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ ఆర్ ప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.




ఎమ్మెల్యేని కలిసి ఆలయ ధర్మకర్తలు

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం ధర్మకర్తలు మంగళవారం నాడు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్లోని వారి నివాస గృహంలో కలిసి, ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించే ఆలయ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించినట్లు ధర్మకర్తలు తెలిపారు. 19వ తారీఖు నాడు శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి వారి పరంపర శ్రీ దేవనాథ స్వామి వారి కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఆలయ మాజీ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్, ధర్మకర్తలు సోం రమేష్, డబ్బికార్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా రక్షణలో షీటీమ్ బృందాలు



- అడుగడునా నిఘాకళ్లతో పర్యవేక్షణ
- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు
- జనవరి నెలలో మొత్తం 23 ఫిర్యాదులకు 12 కేసుల నమోదు

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ జిల్లా షీటీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చందనాదీప్తి మంగళవారం తెలిపారు. జిల్లా పరిధిలో జనవరి నెలలో మొత్తం 23 ఫిర్యాదులు రాగా వాటి విచారణ అనంతరం 12 కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్‌మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతిఅంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయని తెలిపారు. నల్లగొండ షీ టీమ్స్‌బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయ న్నారు.సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్‌లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫొటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సాప్ ఫొటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని పేర్కొన్నారు.మైనర్ బాలికలపై,మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నా మీరు మొదటగానే మాకు తెలియపరిస్తే మీకు ఇబ్బందిలేకుండా చూస్తామన్నారు.మహిళలకు సమస్యలు వస్తే వెంటనే 8712670235, 8712670200, 8712596748, 8096004465 కు నేరుగా పిర్యాదు చేయొచ్చన్నారు.

నల్లగొండ పార్లమెంట్ స్థానంపై సాగర్‌లో ఉత్కంఠ

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ పార్లమెంట్ స్థానంపై నాగార్జున సాగర్‌లో ఉత్కంఠ నెలకొంది. మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి పెద్ద కుమారుడు రఘువీర్ నల్గొండ పార్లమెంటు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన తమ్ముడు నాగార్జునసాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు జైవీర్‌రెడ్డి ఇటీవల హైదరాబాద్ గాంధీభవన్లో రఘువీరారెడ్డి తరపున అప్లికేషన్ అందజేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎంపిక కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకత్వం సిద్ధమవుతోంది. ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరణ కూడా ముగియడంతో 6న(మంగళవారం) పీసీసీ ఎన్నికల కమిటీ వాటిని పరిశీలించనుందని సమాచారం. రఘువీర్ రెడ్డి ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సన్నిహితుడుగా ఉంటూ ప్రజల మన్ననలను పొందారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరపున నల్లగొండ కార్మిక సంఘం అధ్యక్షులు కెతావత్ నగేష్ నాయక్ కూడ నల్లగొండలో రఘువీర్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ టికెట్ కేటాయించినట్లయితే విజయం సాధించడానికి తామంతా కృషి చేసి గెలిపించుకుంటామని తెలిపారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల



ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్‌లు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికిని వారి ఆత్మహత్యలకు కారణమైనటువంటి అధికారులపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆర్సిఓ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ విద్యార్థుల ఆత్మహత్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ 5 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మురళి యాదవ్, నాగభూషణ చారి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నరేష్ గౌడ్, గోపాల్, ఆనంద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం



నవతెలంగాణ-పెద్దవూర

అంగన్వాడీ కేంద్రాలతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. మంగళవారం మండలంలోని చలకుర్తి సెక్టారు పరిధిలోని నాయినవాని కుంట తండ, నాయినవాని కుంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పట్వాడ, పోషణమాసం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన పోషక నియమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, అంజమ్మ, ఆయాలు శౌరి, అదేమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జహీద బేగం, మాజీ సర్పంచ్ రమావత్ జానీ, అంజలి, సరిత, స్వాతి, అనూష, మంజుల, వైశాలి, లలిత, శ్రీను, భర్మ, గణేష్, సిపాయి, మౌనిక పాల్గొన్నారు.

హెలీప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-కోదాడరూరల్



నేడు కోదాడ పట్టణానికి మంత్రులు వస్తుండడంతో పట్టణ శివారులో బైపాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌ను కలెక్టర్ వెంకట్రావు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలో వంద పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేడు పట్టణానికి రావు వస్తుండడంతో కార్యక్రమాలకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వాస్పత్రిని సందర్శించారు. అవాంఛనీయ సంఘటనలు రోడ్డు చేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ ప్రకాష్‌యాదవ్, తహసీల్దార్ సాయిగౌడ్, డాక్టర్ దశరథ, విక్రం రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలి



- కలెక్టర్‌కు వినతి అందజేసిన ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఉపాధి హామీ పని దినాలను వంద రోజుల నుంచి రెండు వందల రోజులకు పెంచాలి అని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. అభయ హస్తం డబ్బులను వాపస్ ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. డ్వాక్రా మహిళల కోసం 2009 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టింది, 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలల వద్ద సంవత్సరానికి 365 రూపాయలు వసూలు చేసింది. కానీ ఈ పథకాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని గాలికి వదిలేసి పేద మధ్యతరగతి ప్రజలను ముఖ్యంగా మహిళలను మోసం చేసిందని వారన్నారు. ఆ డబ్బును ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల బ్యాంకు అకౌంట్లో జమ చేసి వీరిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి ,పట్టణ ఉపాధ్యక్షురాలు మాయ రాణి పట్టణ నాయకురాలు, సునీతలు పాల్గొన్నారు.

జర్మనీలో నర్సింగ్‌కు 27న అవగాహనా కార్యక్రమం

భువనగిరి రూరల్ :తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టుమాకామ్), జర్మనీలో నర్సింగ్ కోసం విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి 7 ఫిబ్రవరి, 2024న నిమ్స్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ 22-35 సంవత్సరాల వయస్సు గల నమోదిత కళాశాలలు/సంస్థల నుండి నర్సింగ్ గ్రాడ్యుయేట్లు/ జీఎన్ఎం డిప్లొమా హెూల్డర్లు జర్మన్ భాషా తరగతులలో చేరడానికి ఈ అవగాహన కార్యక్రమం, ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చని, ఎలాంటి ముందస్తు పని అనుభవం లేని ఫ్రెషర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చనారు. జర్మన్ భాషపై నివాస శిక్షణ, జర్మనీలో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు టుమాకామ్ ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులకు హైదరాబాద్‌లో అందించబడతాయి. విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులు నెలవారీ 1.9 -2.5 లక్షల వరకు ఇతర అలవెన్సులు, కుటుంబ వీసాలు పొందగలరని, పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల నర్సింగ్ అభ్యర్థులు, 9908830438 ను సంప్రదించాలని లేదా టుమాకామ్ యాప్‌తో నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు.మరిన్ని వివరాల కోసం, దయచేసి www.tomcom.telangana.gov.in నిసందర్శించాలని కోరారు.

ఎస్సై అంతిరెడ్డికి అభినందనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి ఎస్సైగా నర్రా అంతిరెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం సీపీఐ(ఎం) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రామోజు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్‌ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఔరవాణి ఎంపీటీసీ ఎస్సార్ జయలక్ష్మీ, మండల కమిటీ సభ్యులు దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వరం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 07. 2024 | www.navatelangana.com

లారీఓనర్ల సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

లారీ ఓనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో నూతన కమిటీ సభ్యుల ఎంపిక సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సింగాప్రరం మల్లారెడ్డి, సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అనంతుల నాగరాజు, కార్యదర్శిగా గార్లపాటి రాంభద్రారెడ్డి, కోశాధికారిగా ఆత్మూరి నవీన్‌కుమార్‌లు ఎన్నిక కాగా వారిని ఘనంగా సన్మానించారు.

పాలకుల దృష్టి రాజకీయాలపై ఉంటే ఏ ప్రాంతం అభివృద్ధి చెందదు




నవతెలంగాణ-నకిరేకల్

పాలకుల దృష్టి రాజకీయాలపై ఉంటే ఏ ప్రాంతం అభివృద్ధి చెందదని బీజేపీ భువనగిరి పార్లమెంటు నాయకులు పీవీ.శ్యాంసుందర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో విజన్ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ అభివృద్ధి పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాలకు పక్కా భవనం లేకపోవడం విద్యార్థులకు ఇబ్బందికరమన్నారు.ఏరియా ఆసుపత్రులలో ఉన్న సిబ్బంది పనితీరుపై స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలన్నారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలను డాక్యుమెంటు రూపంలో పొందుపరిచి వాటి పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. ఎన్నికలప్పుడు పాలకులు చేసే ఓట్ల రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ నాయకులు మండల వెంకన్న, యానాల శ్రీనివాసరెడ్డి, గుడుగుంట్ల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో హై టెన్షన్

- రాజకీయ వేదికగా నల్లగొండ
- రాజుకుంటున్న కృష్ణాజలాల వివాదం
- 13న నల్లగొండ సభతో కేసీఆర్ రీ ఎంట్రీ
- చెక్ పెట్టేందుకు రేవంత్ సర్కార్ ఆంక్షలు

మిర్యాలగూడ:నల్లగొండ జిల్లాకేంద్రంలో ప్రస్తుతం హైటెన్షన్ నెలకొంది.అధికార ప్రతిపక్ష పార్టీలకు రాజకీయ వేదికగా మారింది.కృష్ణాజలాల వివాదం రోజురోజుకు ముదురుతుండడంతో మాటల యుద్ధం కొనసాగుతుంది. ఏకంగా ముఖ్యమంత్రి, మంత్రులు గత ప్రభుత్వంలో చేసిన తప్పులను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ విధానాల కారణంగానే కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి కౌంటర్‌గా బీఆర్ఎస్ మాజీ మంత్రులు కృష్ణాజలాలను కేంద్రానికి అప్పగించి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని విమర్శలు చేశారు.ఒక దశలో పరుశ పదజాలంతో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకరిపై మరొకరు ఘాటైన విమర్శలు చేసుకొని మాటల యుద్ధానికి తెరలేపారు. ఈ నేపథ్యంలో తాజాగా మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అందులో కేసీఆర్ హాజరై కృష్ణా జలాలను కేంద్రానికి అప్పగించడంతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ వాదాన్ని మరోమారు వినిపించేందకు ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంగా బారీ బహిరంగ సభను నిర్వహించేందుకు నిర్ణయించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన సభ జరిపితీరుతామని తేల్చిచెప్పడంతో అధికార కాంగ్రెస్ తేరుకుంది. ఆ సభను నిర్వర్యం చేసే దిశగా ఎక్కడలేని విధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆంక్షలు విధించింది. ఈ రోజు నుండి నెలరోజుల పాటు జిల్లా కేంద్రంలో పోలీసుల అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ధర్నాలు,రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని ఆంక్షలు విధించింది.ఈ మేరకు జిల్లా ఎస్పీ చందనాదీప్తి 30,30ఎ పోలీస్ యాక్ట్ 1861 అమలులోకి తీసుకొచ్చారు.ఈ చట్టం ద్వారా నెల రోజుల పాటు ఆంక్షలు అమలులో ఉంటాయని ప్రకటన విడుదల చేశారు. దీనితో జిల్లాలో హైటెన్షన్ నెలకొంది. సభ జరుగుతుందా లేదా జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు.ఒకవేళ జరిపేందుకు ప్రయత్నిస్తే ముందస్తుగా అరెస్ట్ చేస్తారా అనే విషయాలు చర్చానీయాంశంగా మారాయి.కేసీఆర్ రీ ఎంట్రీకి నల్లగొండ వేదిక కావడం అధికార పార్టీ కూడా అది విజయవ ంతం కాకుండా ఆంక్షలు విధించడంతో నల్లగొండ జిల్లా కేంద్రం ప్రస్తుతం వ ౕ ట్ టా షి క్ గా మారింది.



విద్యార్థుల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ఆదివారం రోజున జరిగిన సంక్షేమహాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యపైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని వారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల పరిస్థితి గాలికి వదిలి లేసి కనీసం సొంత భవనాలు లేక కనీస సౌకర్యాలు లేక రెగ్యులర్ వార్డెన్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరిగి విద్యార్థిని కుసుమాలు రాలిపోతున్నారని వారన్నారు. హాస్టల్ల పరిస్థితిని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంగానే ఇలాంటి సంఘటన తరచుగా జరుగుతున్నాయని వారన్నారు. వెంటనే భువనగిరిలో జరిగిన సంఘటన పైన పూర్తి సమగ్ర విచారణ చేసి విద్యార్థిని కుటుంబాలకు ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వనం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్ గంగాదేవి సాయికుమార్, శుద్ధగోని పరమేశ్వర్, నాగరాజు, శివలు పాల్గొన్నారు.

'సమాజ చైతన్యానికి కవులే కీలకం'

నవతెలంగాణ-నల్గొండటౌన్

సమాజ చైతన్యవాహికలు కవులే అని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. సిలువేరు సాహితీ కళాపీఠం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో కోదాడ నుండి నడిగూడెం వరకు నిర్వహించనున్న కవి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సిలివేరు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కౌండిన్య మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరచడానికి నిర్వహించే ఇటువంటి కవయాత్రలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు.ప్రముఖ సాహితీవేత్త రఘువీర్ ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇప్పటివరకు ఐదు కవి యాత్రలు జరిగాయని, ఈనెల 11 ఉదయం 10 గంటలకు కోదాడ నుండి ప్రారంభించనున్న ఈ యాత్ర ఆరవదన్నారు.ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ లింగనబోయిన లేఖనందాస్వామి, డాక్టర్ సాగర్ల సత్తయ్య, యర్ర దేవదానం, బండారు శంకర్, దాసోజు శ్రీనివాస్, యన్నమల్ల దేవేందర్, భద్రయ్యతదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టుకు పేషీకి హాజరైన సందర్భంగా వారు మాట్లాడారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని అడిగితే విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి, ఏడు సంవత్సరాలుగా కోర్టు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నియంత పోకడల వల్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందన్నారు. ప్రజలకు అనుగుణంగా ఉండకపోతే ప్రభుత్వాలు కూలిపోతాయని అసెంబ్లీలో ప్రజలు నిరూపించారన్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులను పరిశీలించి ఎత్తివేయాలని కోరారు. కోర్టు పేషీకి సహకరించిన న్యాయవాదులు తడక మోహన్, ఎమ్‌డి.ఖయ్యూమ్ ఉన్నారు. పేషీకి హాజరైన వారిలో దొడ్డి లింగస్వామి, ఆవుల శివాజీ, చీమకండ్ల మధు, పబ్బు శివ, కూనూరు గణేశ్, నత్తి నరేశ్, బత్తుల వేణు, చిన్నం సాయి, బాల్యం నరేశ్, దొంతగోని అమరేందర్, మాడగోని కిరణ్, పబ్బు నవీన్, అరూరి నితిన్, బొమ్మకంటి వినోద్ ఉన్నారు.

11 నుండి కొండపైకి ఆటోలకు అనుమతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈనెల 11 నుండి కొండపైకి ఆటోలను అనుమతించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం గత కొంతకాలంగా ఉన్న డిమాండ్ ను పరిష్కరించేందుకు జిల్లా స్థాయి అధికారులతో కొండపైన రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఈ నెల 11 నుండి ఆటోలను కొండపైకి వెళ్లేందుకు పర్మిషన్ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష పార్టీలు కూడా కొండపైకి ఆటో అనుమతించాలని ఇంతకుముందు కోరాయని దానికి తాము కూడా మద్దతు తెలిపి తక్షణం కొండపైకి ఆటోలు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని రవాణాశాఖ అధికారులు, దేవస్థానం అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో కొండపైకి ఆటోలు వెళ్తాయి అన్నారు ప్రతి ఆటోకు నెంబర్తో పాటు లక్ష్మీ నరసింహ స్వామి చిత్రపటం ఉంటుందన్నారు. ఉదయం నాలుగు గంటల నుండి 1గంటల వరకు ఒక షిఫ్ట్ ఒంటిగంట నుండి రాత్రి 11 గంటల వరకు మరొక షిఫ్ట్ లో ఆటోలో నడుస్తాయన్నారు. కోండ పైన కోన్ని పనులు సమన్వయం లేక గజిబిజిగా తయారయ్యాయని వాటన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట దేవస్థానం ఈవో రామకృష్ణారావు చైర్మన్ నరసింహమూర్తి డిఇఒ భాస్కర్ అధికారులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 31 of 2023
BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Kodad Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**
AND
1) Kollapuri Rama Krishna, S/o. Peda venkataiah, Age: 30 years, Occ: Constable, Special Protection Force, KTPS, Palvancha, Empl. Id:, R/o. H.No.2-225, mukundha puram, Mungala Mandal, Suryapet District.508233
2) Salluri Sreenu, S/o. Bhagya rao, age: 34 years, Occ: Constable, Special Protection Force, KTPS, Palvancha, Empl. Id: , R/o. H.No. 2-44/1, allipuram, Mattampally mandal, Suryapet Distrct. 508204
3) Bade Srikanth, S/o. Pichaiah, age: 35 years, Occ: Seniot Officer, Telangana Grameena bank, Ichoda, R/o. H.No. 2-262, Mukundapuram, Munagala Mandal, Suryapet District. 508233
4) Kallathiripi Yedukondalu, S/o. Kotaiah, age: 29 years, Occ: Constable, Special Protection Force, KTPS, Palvancha, Empl. Id: , R/o. Mukundapuram, Akuparmula Post, Munagala Mandal, Suryapet District.508233
....**Defendants/Opponents/ Respondants.**
MEMO FILED ON BEHALF OF PLAINTIFF
The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 4 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.
Nalgonda,
ZONAL LEGAL OFFICER

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



గరిడేపల్లిలో..

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య కోరారు.మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం అనుబంధ పార్ బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు చింతకుంట రాము, మేకపోతుల వీరబాబు, కాకిలేటిసుబ్బారావు, ఇంటితిరుపయ్య, గడ్డంనాగరాజు,శీలంరాజు,చల్లశ్రీను,బొడ్డువీరయ్య,గుండెబోయిన శ్రీను,అమరబోయిన ప్రసాద్, కనకయ్య,ఆకం రామారావు, తురక రమేష్, లక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల :దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి పాలకవీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో సమ్మెకు సంబంధించిన నోటీసును సీనియర్ జనరల్ సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను తీసుకురావాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముశం నర్సింహ, నన్నెపంగ రమేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీజేపీ కార్పొరేట్ విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు యాకూబ్ పిలుపునిచ్చారు. ఈనెల 16న జరుగు దేశ వ్యాప్త కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం హెల్త్ సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రమీల, మండాది ఉమా, పోలేపల్లి బువ్వమ్మ,సువర్ణ, పద్మ, భవాని, ప్రమీల ,సైదమ్మ వెంకటమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..

నూతనకల్: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్కసుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి, కల్లెం కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి గుగులోత్ కృష్ణనాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తొనుకునూరి సైదులు గౌడ్ , భద్రాచలం, జటంగి గణేష్ యాదవ్, కందుకూరి శ్రీకాంత్, పాల్వాయి నాగరాజు, ఐరుగు కిరణ్ ,కోరివి గంగయ్య, సాబాది వాసుదేవరెడ్డి, కొంగల నరేష్, అనంతుల మహేష్, దేవరకొండ సాయి, నకిరేకంటి వీరబాబు,కొండ్ర సందీప్, లక్ష్మీకాంత్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

సూర్యాపేట: ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయలసిందిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐటీయూసీ బాధ్యులు నిమ్మల ప్రభాకర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సుధాకర్ పీవీసీ,సువెన్ ఫార్మా కంపెనీల మేనేజర్లు మూర్తి, సైదులుకు వారు సమ్మె నోటీసులను అందజేసి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు 26 వేలు అమలు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిఐటియు జిల్లా నాయకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పెద్దవూర పోలీస్ స్టేషన్ పరిధిలో గర్నెకుంట గ్రామంలో గత ఆగస్ట్ 28న జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాగర్ సర్కిల్ సి.ఐ బీసన్న పెద్దవూర ఎస్ఐ రమేష్ అజ్మీరా నింది తుడి వివరాలు వెల్లడించారు.అనుముల గ్రామానికి చెందిన కూరకుల మల్లయ్య(31) ని అరెస్టు చేశారు. నిందితుడు గత ఆగస్ట్ 29వ తేదీన మధ్యాహ్న సమయంలో గర్నెకుంట గ్రామానికి చెందిన ఘనపురం లావణ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న బంగారు చైన్, నల్లపూస గొలుసు,బంగారు కమ్మలు, జత మాట్లీలు,మొత్తం 6తులాల బంగారం, 1లక్ష రూ.,నగదు చోరీ చేశారు. నిందితుడిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారం నల్లపూస గొలుసు,మాటిల్ మొత్తం 3తులాలను మరియు రూ.50వేలు నగదు సీజ్ చేశామని మిగతా మూడు తులాల బంగారం ఏపీజీవీబీ బ్యాంకులో తాకట్టు పెట్టినట్లు, 50వేల రూపాయలు వాడుకున్నట్లు తెలిపారు. దొంగతనము కేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ శ్రీనివాస్, యోగి, కిషన్, రాజు, రవి, హోంగార్డ్స్ మధు, సైదులు,హసియా నాయక్,రవి నాయక్ మరియు హనుమంతులను సీఐ బీసన్న ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అనుమతి లేకుండా సభలు సమావేశాలు జరపరాదు

నవ తెలంగాణ-కొండమల్లేపల్లి

పోలీసుల అనుమతి లేకుండా గ్రామాలలో గాని పట్టణాల్లో గాని సభలు, సమావేశాలు, మీటింగులు, ర్యాలీలు ,జరపరాదని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల్లో నెలరోజుల పాటు 30 30ఏ పోలీస్ యాక్ట్ 18 61 అమలులో ఉందని పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేనిది ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు సమావేశాలు జరపరాధని అన్నారు .పోలీసులు సూచించిన నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని నిబంధనలను పాటించని యెడల అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఓపెన్ ఇంటర్ పరీక్ష ఫీజు ఈ నెల21 లోపు చెల్లించాలి

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్‌ఇంటర్ 2024- 25 విద్యా సంవత్సరానికి విద్యార్థులు అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజు ఫిబ్రవరి 12 నుండి 21వ తారీకు వరకు చెల్లించేందుకు గడువు తేదీని ప్రభుత్వం ప్రకటించినట్టు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త, ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి పేపర్‌కు రూ.25 అదనపు రుసుముతో 13 ఫిబ్రవరి నుండి 27 ఫిబ్రవరి 2024 వరకు, 50 రూపాయల అపరాధ రుసుంతో ఫిబ్రవరి 28 నుండి 4 మార్చ్ 2024 వరకు గడువు ఉందన్నారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్‌లో మీ సేవా కేంద్రం లేదా టీఎస్ ఆన్‌లైన్ నుండి కానీ పరీక్ష ఫీజు చెల్లించాలనికోరారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు కళాశాల సహాయ సమన్వయకర్త ఫోన్ నెం: 9160389 007ను సంప్రదించాలన్నారు.

వడ్ల దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ మండల పరిధిలోని తెప్పలమడుగు గ్రామంలో మల్లిరెడ్డి రామానుజరెడ్డికి చెందిన అమ్మ రైస్ మిల్లులో వడ్ల బస్తాలు దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులు హాలియ మండలం చెలమరెడ్డి గూడెంకు చెందిన శ్రీకాంత్ మరియు నిడమనూర్ మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మహేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సాగర్ సర్కిల్ సి.ఐ బీసన్న,పెద్దవూర ఎస్ఐ రమేష్ అజ్మీరా తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



'ఆశాలకు నెలకు రూ.26వేలివ్వాలి'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వైద్యరంగంలో పనిచేస్తూ మెరుగైన సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్నతో కలిసి మంగళవారం నార్కట్‌పల్లి, అక్కినపల్లి, క్షేత్రస్థాయి వైద్యాధికారులకు సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సామజానకి, నాగలక్ష్మి, అరుణ, కొండవాణి పాల్గొన్నారు.

15,16, 17వ తేదీలలో తెలుగు సాహిత్య మహాసభ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈనెల 15, 6, 17వ తేదీలలో తెలుగు సాహిత్య మహాసభ, తెలుగు లిటరరీ కాంగ్రెస్ నిర్వహించ తలపెట్టిన కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ తెలుగు శాఖ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం ఆచార్య అంజిరెడ్డి డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ అరుణ ప్రియ,ప్రిన్సిపాల్ ఆర్ట్స్ కళాశాల చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలుగు సాహిత్యంలో రాదగిన మార్పులను ఈ సభ సమన్వయ పరుస్తుందని భావించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ అధ్యాపకులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ సత్యనారాయణ, గంగాధర నర్సింహ, అనితకుమారి, ఇతర శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కిరాణం అసోసియేషన్ నాయకులు ఎస్‌వి ట్రేడర్స్ సముద్రాల శ్రీనివాస్, బాలాజీ ట్రేడర్స్ ఏనుగుల మధు, అమాలీ కార్మికులతో కలిసితో కలిసి సమ్మె నోటీస్ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ, మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సంగిరాజు మండల నాయకులు మద్దేబోయిన ఉప్పలయ్య బండ సిద్దులు సుంకరి బాలరాజు అమర్నాథ్ కిష్టయ్య కడకంచి సురేష్ రేగొండ నాగభూషణం హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ఖానాపురంలో నీటి కోసం అల్లాడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు

● పట్టించుకోని గ్రామపంచాయతీ పాలకవర్గం

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని ఎస్సీ 2వ వార్డులో సుమారు రెండు నెలలుగా పంచాయతీకి సంబంధించిన త్రాగు నీరు రాక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వార్డు ప్రజలు మంగళవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇదే విషయమై అధికారులకు పలుమార్లు సమస్యను విన్నవించుకున్నా, గ్రామ సభలో ఇదే విషయాన్ని ప్రస్తావించి నప్పటికీ సమస్యను పరిష్కరించలేదని పేర్కొన్నారు. సమస్య తీవ్రతను తెలియపరచుటకే రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది గా నీటి అవసరాలు తీర్చే వార్డులో బోరింగ్ సైతం తీసేసారని దీంతో నీటి సమస్య ఇంకా తీవ్రమైంది పంచాయతీ పాలకవర్గం ఎస్సీ వీధిలో సమస్య ఉందని చెప్పినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

ఆలేరు టౌను:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఆలేరు పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ జి వెంకట శ్రీను కు ఫిర్యాదు చేశారు.బాల్క సుమన్ పై ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేసి కఠిన చర్యలను తీసుకోవాలని మండల యూత్ అధ్యక్షుడు ఊట్కురి సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, ఎంఏ ఎజాజ్ ,ముదిగొండ శ్రీకాంత్ ,ఎగిడి మల్లయ్య కృష్ణ, సంతోష్,ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ , ప్రధాన కార్యదర్శి కర్రె అజయ్, పరే రమేష్ , మేకల నరేష్, క్రాంతి నాయక్, సుంకరి విక్రమ్, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్ , మల్లేష్, జహంగీర్, సాయి కుమార్ , సాయిరామ్, గంగు నాయక్ ,మహేష్, సంతోష్, శివ ,చంద్రశేఖర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కెనరా బ్యాంక్ వద్ద యూటర్న్ ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని బోనగిరి టు చిట్యాల రోడ్డుపై నిర్మిస్తున్న నూతన రోడ్డులో ఏర్పాటు చేస్తున్న డివైడర్‌కు కెనరా బ్యాంక్ సమీపంలో యూటర్న్‌కు దారి ఇవ్వాలని ఆర్అండ్‌బీడికి పట్టణవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కందుల హనుమంతు, స్థానిక కిరాణావ్యాపారి పెండెం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాము యూటర్న్ తీసుకోవాలంటే 1/2కిలోమీటర్ వరకు వెళ్లి రావాల్సి వస్తుందన్నారు. యూటర్న్ దారి ఇప్పించి ప్రజల ఇబ్బందులు తొలగించగలరని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, మహిళా సంఘం నాయకులు రేపాక పోచమ్మ, యాట భాగ్యమ్మ, కందుల లలిత, కేశబోయిన ఇందిరమ్మ, యాటా అనసూయ, కందుల పద్మ, కందుల రాములమ్మ, కందుల లక్ష్మమ్మ, కందుల భాగ్యమ్మ, బచ్చు సుక్కమ్మ, పబ్బు ఉమా తదితరులు ఉన్నారు.

కొండపైన వర్తక సంఘం అధ్యక్షునిగా మాధవులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కొండ పైన వర్తక సంఘం నూతన అధ్యక్షునిగా గడ్డమిది మాదవులును ఏన్నుకున్నారు. మంగళవారం వర్తక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండపైన వర్తక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొన్నే రమేష్ అధ్యక్షులుగా గడ్డమీది మాధవులు, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా కీసర బాలరాజ్, వడ్లోజు వెంకటేష్, గుజ్జ శ్రీను, కోశాధికారిగా గుండ్లపల్లి నరసింహ, సహాయ కార్యదర్శిలు గడ్డమీది రాజు, కన్నాయి సుగుణమ్మ, కార్యవర్గ సభ్యులు గా కల్వకుంట్ల శేఖర్ ,సిహెచ్ సంతోష్ రెడ్డి,నల్ల వెంకటరెడ్డి,జెల్లాభానుచందర్ పబ్బ రామకృష్ణ ,బెజగం శివకుమార్ సిల్వేరు కిషోర్, యేలకంటి మోహన్ బైరగాని ప్రవీణ్, గడ్డమీది దామోదర్ గొర్ల నవీన్ కుమార్,ఇందిరా, గౌరవ సలహాదారులు తడ్క వెంకటేష్, కైరం కొండ నవీన్ లు ఏన్నికయ్యారు.

బీఆర్ఎస్‌కు డీఎల్‌డీఏ చైర్మెన్ రాజీనామా

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిఎల్‌డిఎ చైర్మెన్ మోతే పిచ్చిరెడ్డి మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి మహేందర్ రెడ్డి దంపతుల అహంకార ధోరణితో అవమానించడాన్ని సహించలేక పార్టీ వీడుతున్నట్లు ఆయన ఆవేదనతో తెలిపారు. ఆయనతోపాటు మదర్ డైరీ మాజీ డైరెక్టర్ మోతే పూలమ్మ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి భిక్షం, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన లింగం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నరసింహ తదితరులు కూడా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

సమ్మె విజయవంతంపై సంతకాల సేకరణ

నవతెలంగాణ-భువనగిరి

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణం కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. మంగళవారం సి ఐ టి యు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల అడ్రపద్దకు వెళ్లి సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ వీళ్ళు తరబడిగా అనేక వేల మంది ఉపాధి లేక జీవన ఉపాధి కోసం భవనిర్మాణ కార్మికులుగా పట్టణాల్లో గ్రామాల్లో పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిశీలించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న వారి సమస్యలు పరిష్కారం చేయడం లేదనీ అన్నారు ఈకార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు యాదగిరి యెల్లయ్య, శ్రీనూ నర్సంహా, లత, అనిత లక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల బహూకరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో రోటరీ క్లబ్ భువనగిరిసెంట్రల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాథమిక పాఠశాలలో బద్దం రంగారెడ్డి సౌజన్యంతో రూ.60, 000 విలువ గల బెంచిలను ప్రధానోపాధ్యాయురాలకు సబితకు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు పకీరు కొండల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలకు అవసరమగు ఎన్నో వసతులు ఏర్పాటు చేయడం జరిగినదనీ, సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు ముందున్నాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విట్టల్ వెంకటేష్, సల్ల పాండు, ఫకీరు యశ్వంత్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ హుండీ ఆదాయం రూ.14 లక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కే.మహేందర్ కుమార్ పర్యవేక్షణలో 134 రోజులకు హుండీ లెక్కింపులో 14,00,607 రూపాయల నగదు సమకూర్చినట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చక సిబ్బంది,శ్రీ దుర్గా శివశక్తి సాయి సేవా సమితి సభ్యులు స్థానిక బ్యాంక్ క్యాషియర్ జి.నరేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని సోమారం, దూది వెంకటాపురం గ్రామాలలో కురుమ సంఘం అధ్యక్షులను మండల అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. సోమవారం కురుమ సంఘం అధ్యక్షులుగా బండ లింగయ్యను,ఉపాధ్యక్షులుగా జూకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిన్నం బాలరాజు, కార్యదర్శి, పుప్పాల సిద్దులు, చిన్నం సంపత్ కుమార్, సహకార కార్యదర్శి పుప్పాల బిక్షపతి, కర్రే పరశురాములు, పుప్పాల కరుణాకర్, సలహాదారులు పుప్పాల నర్సయ్య, లియువజన విభాగంలిఅధ్యక్షులు చిన్నం స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

హాస్టల్ విద్యార్థుల మృతి బాధాకరం

- **మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి**

నవతెలంగాణ-భువనగిరి

ముక్కుపచ్చలారని పదవతరగతి విద్యార్థులు మృతి చెత్తడం బాధాకరమై దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి ఎస్సీ హాస్టల్లో సందర్శించారు ఈ కుటుంబీకులను హాస్టల్ సిబ్బంది, హాస్టల్ విద్యార్థులతో ఫోన్లో శిల్పారెడ్డి మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటో డ్రైవర్ వికలి చేష్టలను తన తల్లిదృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ విషయాన్ని వార్డెన్ కూడా చెప్పినట్లు ఆమె తెలిపింది. అనంతరం శిల్పారెడ్డి విలేకరులతో మాట్లాడారు. భువనగిరిలో ప్రైవేటు భవనంలో నడుస్తున్న ఎస్సీ హాస్టల్లో చూస్తే ఎస్సీ హాస్టల్లో ఎంత అధ్వానంగా నడుస్తున్నాయో అర్థం అవుతున్నాయన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ ముఖ్యం కాదని మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ఉండాలన్నారు. రాష్ట్ర మంత్రి పొంగిలేటితో పాటు మహిళా మంత్రులు ఇక్కడికి వచ్చి చూడాలని విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని తో పలికారు. ప్రభుత్వం ఈ సంఘటనపై ఆలోచించాలన్నారు. సరైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే మహిళా మోర్చ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో సురివి లావణ్య, కౌన్సిలర్లు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ మంగళవారం తహసిల్దార్ శివకోటి హరికృష్ణకు వర్కింగ్ జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు మాట్లాడుతూ చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూమిలో ఎంతోకా లంగా ఎదురు చూస్తున్నా వర్కింగ్ జర్నలిస్టులం దరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని తాహసిల్దార్ హరికృష్ణకు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరిన వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం 5వ రోజుకు చేరింది. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశానికి కౌన్సిలర్ల డుమ్మా

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించాల్సి ఉండగా చైర్మన్ వస్పరి శంకరయ్య తో పాటు పూర్తిస్థాయిలో కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో సమావేశం మధ్యలోనే అర్ధాంతరంగా నిలిచిపోయింది. గత మూడు రోజుల కిందట ఏర్పాటు చేస్తున్నట్టు ఎజెండాలు కౌన్సిలర్లకు అందినప్పటికీ సమావేశానికి మాత్రం హాజరు కాలేదు. ఇటీవలే మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పై అవిశ్వాసము వీగిపోయిన సంగతి పాఠకులకు తెలిసిందే. తీరా మీటింగ్ సమయానికి నాకు సొంత పని ఉన్నదని చెప్పి కమిషనర్ కి తెలవకుండా వెళ్లిపోవడం జరిగినది. 11 గంటలకు కౌన్సిలర్లు రాగా, కమిషనర్ చక్రపాణి కి తన సొంత పనులని కౌన్సిలర్లు స్థానికంగా లేనట్లు సమాచారం. పురపాలక సంఘం అభివృద్ధికి ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు పాటు పాడాలని ప్రజలు కోరుతున్నారు. కౌన్సిలర్లు. బేతి రాములు, చింతలపల్లి సునీత, సమంత రెడ్డి, సంగు భూపతి, కందుల శ్రీకాంత్, మోర్తాల సునీత, దాసి నాగలక్ష్మి, జూకంటి శ్రీకాంత్, కమిషనర్ చక్రపాణి, మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు చెప్పేది ఆలకించాలి

- **అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**

నవతెలంగాణ-భువనగిరి

ఉపాధ్యాయులు చెప్పేది సరిగా ఆలకించాలని, చదువు మీదనే శ్రద్ధ కనబరచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం సేవా భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ, చౌటుప్పల్ ఆధ్వర్యంలో రాయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతి రోజూ బాదం పాలు అందచేసే కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ 14 ఏళ్లుగా అమ్మానాన్న ఫౌండేషన్ తరపున అనాథలైన వృద్ధులను, మానసిక దివ్యాంగులను చేరదీసి వారికి సేవలందిస్తూ, రెండు సంవత్సరాలుగా సేవా భారత్ పేరిట పాఠశాల విద్యార్థులకు పోషక విలువలు కలిగిన బాదం మిల్క్ అందించడం అభినందనీయమన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి సేవలందిస్తున్న సేవా భారత్ సంస్థ అధ్యక్షులు గట్టు శంకర్ అభినందనీయులని అన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని అన్నారు. సేవా భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు గట్టు శంకర్ మాట్లాడుతూ. జిల్లాలో 3 పాఠశాలలకు బాదం పాలు అందిస్తున్నామని, అదే విధంగా అవసరమున్న పాఠశాలలకు మౌళిక వసతులు తమ ఫౌండేషన్ తరపున అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, కౌన్సిలర్ నాయిని అరుణా చందర్, ప్రధానోపాధ్యాయురాలు అండాళు, ఉపాధ్యాయులు రంగయ్య, ఉపాధ్యాయులు, సేవా భారత్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి కాటంరాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయంత్‌కుమార్ 652 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీచేశారు. అనంతరం పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయురాలు మణిమాల ఐదు లక్షల 30వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలు, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, పద్మావతి, పద్మజ, రజిని, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేయడం సరికాదు

నవతెలంగాణ-రాజాపేట

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు సరికాదని ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ లు అన్నారు. మంగళవారం రాజపేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రఘునాథపురం కటకం స్వామి, గోపగాని యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

మహిళా వికలాంగులకు ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి

మహిళా వికలాంగులకు ఇంటి వద్ద కుటీర పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేసి వారికి ఉపాధి కల్పించాలని ఎన్పీఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.ఎన్ పి ఆర్ డి మహిళా విభాగం జిల్లా కమిటీ సమావేశం కొత్త లలిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా వికలాంగులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. ఇప్పటికీ మహిళల ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఆదుకొని పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పద్మ, కొండాపూర్ మనోహర,బర్ల పార్వతి, కుంచోతు అనసూయ, జి చంద్రకళ పాల్గొన్నారు.

హాస్టళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించాలి

నవతెలంగాణ-వలిగొండ

మండలంలోని సంక్షేమ హాస్టల్లను, కస్తూర్బా గాంధీ పాఠశాల మోడల్ స్కూల్ హాస్టల్‌లను ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సందర్శించి విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మంగళవారం డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థులను పట్టించుకోకపోవడంవల్ల వార్డెన్ల యొక్క నిర్లక్ష్యం మూలంగా భువనగిరిలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అనేక సంవత్సరాలుగా హాస్టల్లో సౌకర్యాలు లేవని ఎన్నిసార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేసిన గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన సుదూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచించి తగిన కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి అన్ని రకాల అవగాహన తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-చింతపల్లి

అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం కేంద్రంలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో మాట్లాడడం జరిగినది అనంతరం ఎస్ఎఫ్ఐ మాట్లాడుతూ.... విద్యార్థులకు అందాల్సిన మెనూ ప్రకారమైన భోజనం అందించడంలో హాస్టల్లో వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు ప్రభుత్వం నిర్ణయించిన మేనూ అమలు చేయాలని పోస్ట్ కారం పెట్టాలని విద్యార్థులు అడిగితే విద్యార్థులను వర్కర్లు బూతు పురాణాలతో తిట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు సంక్షేమ హాస్టల్లో మౌలిక సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో గురవుతున్నారు విధంగా నెలసరి సంబంధించినటువంటి హెల్త్ చెకప్ లు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వీటన్నిటిని చూసి చూడనట్టు జిల్లా అధికారులు కూడా వ్యవహరించడం ఎంతవరకు సరైనదన్నారు ఒక్కొక్క వార్డెన్ కి మూడు నాలుగు హాస్టల్లో ఉప్పజెప్పి జిల్లా అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప విద్యార్థులకు న్యాయం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు... తక్షణమే వార్డెన్లపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చింతపల్లి మండల కార్యదర్శి శివ,చంద్రశేఖర్ రాము, మహేష్, శ్రీను వంశీ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీలో అన్నప్రాసన కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని బండకింది తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది.ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ పాల్గొని పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్ శోభ,నిర్మల, అంగన్వాడి టీచర్ సుగుణ,తల్లులు హాజరయ్యారు.

పలువురు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన దుబ్బాక సోమిరెడ్డి, పాలెం గ్రామానికి చెందిన నోముల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరువురి మృతదేహాలను సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన మెరోజు గోవిందమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

శాంతియుత వాతావరణంలో విగ్రహ ప్రతిష్ఠ జరుపుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈనెల 11న నల్గొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో జరిగే ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నల్లగొండ ఇన్‌చార్జి డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విగ్రహ ప్రతిష్ఠఊరేగింపులో ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని పేర్కొన్నారు. ఊరేగింపులో డీజేలకు అనుమతులు లేవన్నారు. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్, ట్రాఫిక్ సీఐలు గంగాని సత్యనారాయణ, కొండల్‌రెడ్డి, డానియల్, వన్ టౌన్ ఎస్ఐలు శంకర్, సందీప్‌రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, ఎంఐఎం నాయకులు కలీం, కాంగ్రెస్ నాయకులు బషీరుద్దీన్, సీపీఐ(ఎం) నాయకులు దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

బాల్కసుమన్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

నవతెలంగాణ-కేతేపల్లి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్ యాదవ్ మంగళవారం కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా అల్లి అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉందన్నారు.మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులతో పాటు బాల్కసుమన్ కూడా సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.బాల్క సుమన్ మాట్లాడే భాష తీరు మారకపోతే ప్రజలే తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మున్న అశోక్, కొండ మహేశ్, ఏర్పుల నాగరాజు, గౌతమ్‌కుమార్, మున్నా సందీప్ పాల్గొన్నారు.

మునుగోడు: మండలకేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఊరేగించి దిష్టిబొమ్మను దహనం చేశారు . ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ బోయపర్తి ప్రసాద్, మునుగోడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్ ,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాలకూరి మహేష్‌గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రధాన కార్యదర్శి కటం వెంకన్న, ఉప్పునూతల భాస్కర్, చేపూరి రవీందర్, సింగబోయిన నరసింహ, జాల రాజశేఖర్ ,ఆవుల సంపత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట పవన్, కొమనబోయిన నవీన్, నకరకంటి శివాజీ, బోయపర్తి సుమన్, కొంక రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

● ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రతి ఒక్కరు విద్య తో పాటు క్రీడల్లోను రాణించాలని ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి అన్నారు.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న క్రీడలు మంగళవారం ముగి సాయి. ఈ సందర్భంగా కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడారు.క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఐసిడిఎస్ సీడీపీఓలు, సిబ్బంది గోగుల శ్రీహరి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





ఇండ్ల నిర్మాణ అనుమతులు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ప్రభుత్వం పంచిన భూములు, 42, 272 సర్వే నెంబర్లలో ఇండ్ల నిర్మాణం అనుమతులు కోరుతూ, మంగళవారం ఇండ్ల స్థలాల, నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి నివాసం వద్ద గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. 10 - 30 గుంటల భూమిని యోగ మామిడి రాంరెడ్డి వద్ద 1994 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసి వికలాంగులు, కుటుంబ నియంత్రణ చేసుకున్న వారికి, ఇతర నిరు పేదలు 196 మందికి పంచిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నేటికి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదని తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ గతంలో ఆలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు, హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకోలు, రిలే నిరాహార దీక్షలు, వంటావార్పు కార్యక్రమం నిర్వహించినట్లు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వివరించారు. తాసిల్దార్ పంచానామా నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు హద్దులు ఏర్పాటు చేశారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తూ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేయాలని వినతి లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్, కో కన్వీనర్ బోడ హనుమంతు, సిపిఐఎం మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శి సంఘీ రాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాటూరి కృష్ణమూర్తి,న్యాయవాది భీమ గాని హరిబాబు, తిరుపల్లి సురేందర్ రెడ్డి, బఖీ అశోక్, తండా మధు, బాకి రవి, చిట్యాల సుధాకర్ లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రేపు వ్యకాస జిల్లాస్థాయి వర్క్‌షాప్

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 8 న మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోనిశిల్పకుంట్ల గ్రామంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపులుసు సత్యం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం, అల్లిపురం శ్రీనివాస్‌రెడ్డి,ముండ్ల సంజీవతదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వృద్ధ దంపతులు ఆత్మహత్యాయత్నం

● భర్తమృతి,భార్యకు ఆస్పత్రిలో చికిత్స

నవతెలంగాణ-వేములపల్లి



వృద్ధాప్యం ఆదంపతులపాలిట శాపంగామారింది. కన్న కొడుకులు పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. భర్త అక్కడికక్కడే మృతి చెందగా భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మాడుగులపల్లి మండలంలో చోటు చేసుకుంది..ఎస్ఐ క్రైగూరి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన మల్లెబోయిన లింగయ్య(82)అతని భార్య మల్లెబోయిన పెంటమ్మ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఒక్క కూతురు ఉన్నారు.వీరిలో ఒకకొడుకు మృతి చెందాడు .గతకొన్ని నెలలుగా లింగయ్య, పెంటమ్మ భార్యభర్తలు కిడ్నీ, ఇతర వ్యాధుల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పట్టించుకునే వారు లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికిగురైన వృద్ధ దంపతులు ఈనెల 5వ తేదీ సోమవారం రాత్రి 9 గంటలకు దంపతులు నివాసం ఉండేఇంట్లో పురుగులమందుసేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.వీరిలో లింగయ్య అక్కడికక్కడే మృతి చెందాగా , అతని భార్య పెంటమ్మను నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడంతో చికిత్స పొందుతుంది.మృతుడి కూతురు మంగ పద్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మంత్రులు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీవ్ర పదజాలంతో విమర్శించిన మాజీ మంత్రులు వెంటనే క్షమాపణ చెప్పాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందుకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిలి వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకులూరి బసవయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్క రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల సురేష్, నీరుకంటి నారాయణ మండల నాయకులు విష్ణు పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులకు పాలాభిషేకం

నవతెలంగాణ-చిలుకూరు

నాగార్జునసాగర్ ఎడమ కాలవ పరిధిలోని ఆర్యే మేజర్ కాలవలకు సాగు,తాగు నీటిని విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని మండల వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలపరిధిలోని ఆర్యే మేజర్ కాలవలలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మండల నాయకులు వేమూరి సురేష్, వేమూరి శ్రీను, అమరగాని సైదులు, నర్సింహారావు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం కోరుతూ కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటీయూసీ అమాలి కార్మికుల సంఘం ఫిబ్రవరి 16వ తారీఖు న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ జిల్లా చెక్క వెంకటేష్ ఏఐటీయూసీ అమాలి యూనియన్ సభ్యులతో కలిసి కరపత్రం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్, కొడుకు శ్రీనివాస్, పల్లె వెంకటయ్య, నంద బీరయ్య ,జాంగీర్, చంద్రయ్య, గుట్టిపాముల శ్రీనివాసరాజ్, కిష్టయ్య శ్రీశైలం ,సిద్దులు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు స్వాగత సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో మంగళవారం అలగడప, సుబ్బారెడ్డి గూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ అండ్ డబ్ల్యూఎస్ డి ఈ సంపత్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి జగదీష్‌లను గ్రామ పెద్దలు గజ్జల కోటిరెడ్డి, మంద సైదులు గ్రామ ముఖ్య కార్యకర్తలు స్వాగతం తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంగాల వెంకటరెడ్డి, వెంకన్న, శీను, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్దన్ రెడ్డి, బొల్లం లింగయ్య , మంద దానయ్య, మారయ్య పాల్గొన్నారు.